www.epaper.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

సోమవారం 8
డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 101 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 'జన్ ధన్ ఖాతాల్లో రూ.2.75 లక్షల కోట్లు'

హైదరాబాద్: దేశవ్యాప్తంగా జన్ ధన్ ఖాతాల్లో రూ. 2.75 లక్షల కోట్లు ఉన్నాయని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం.నాగరాజు తెలిపారు. ఈ లెక్కన ఒక్కో ఖాతాలో సగటున రూ. 4,815లు ఉన్నట్లు అవుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3.67 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిదారులకు బదిలీ చేసినట్లు చెప్పారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. భారతదేశ ఆర్థిక సమ్మిళితత్వ ప్రయాణాన్ని నాగరాజు ఒక 'అద్భుతం'గా అభివర్ణించారు. 2014లో ప్రారంభించిన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిందన్నారు.

## నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత


# మరో లెక్క



- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య

హైదరాబాద్

సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ - మిగతా3లో



## ట్రావెల్ కష్టాలకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక రైళ్లు

- అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది.
- బాధిత ప్రయాణికులకు ఆదుకునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది.
- ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను చేర్చనుంది.
- ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు.

## గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా..

# దోపిడీ ఆగలేదు

- ఏ వర్గంలోనూ మార్పు రాలేదు
- పది మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు
- హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు?
- 'పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌కి ఏ మాత్రం తేడా లేదు
- దేవుడిపై ప్రమాణం చేసి హామీలు ఇచ్చిన రేవంత్ ఎన్నింటిని అమలు చేశారో చెప్పాలి,
- ఒక్క నిరుద్యోగికి కూడా భృతి ఇవ్వలేదు.



హైదరాబాద్/నల్లగొండ

పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నియంత పాలన, - మిగతా3లో

## విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్


- ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసు
- విమానాల రద్దుపై ఇండిగోకు డీజీసీఏ ఫైర్
- 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని డీజీసీఏ ఆదేశం
- కొత్త నిబంధనల అమలులో వైఫల్యమే కారణం
- డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం: ఇండిగో
- ఇటీవలి అంతరాయాల తర్వాత గాడిన పడుతున్న ఇండిగో సేవలు
- 75 శాతానికి చేరిన విమానాల సమయపాలన




## 32 ఏళ్ల తర్వాత.. షాంఘైలో కొత్త భవనంలోకి భారత కాన్సులేట్

- చైనా తూర్పు ప్రాంతంలో భారత్‌కు చెందిన అనేక వ్యాపార సంస్థలున్నాయి
- ఇక్కడి వారికి ఈ షాంఘై కాన్సులేట్ సేవలందించనుంది.
- 1992 నుంచి షాంఘై ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్‌లో ఈ కార్యాలయం కొనసాగుతోంది.






## వారిది వ్యూహాత్మక వివేకం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుంది
- ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకం
- ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది
- ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలి

## రెండేళ్ల పురోగతిపై


# ప్రభుత్వం నివేదిక

- కొత్త విమానాశ్రయాలు, రోప్‌వేలకు మార్గం సుగమం
- వచ్చే ఏడాది అందుబాటులోకి రానున్న విమాన కార్గో సేవలు
- హ్యామ్ పద్ధతిలో రూ.11,399 కోట్లతో 419 రోడ్ల అభివృద్ధి
- రెండేళ్ల ప్రగతిని నివేదికలో వెల్లడించిన రహదారులు, భవనాల శాఖ



హైదరాబాద్

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం నూతన ప్రాజెక్టులను ప్రారంభించేందుకు కసరత్తులు చేస్తోంది. రహదారులు-భవనాల శాఖ పరిధిలో రెండేళ్ల పురోగతిపై ఓ నివేదికను విడుదల చేసింది. దీనిలో తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు, రోప్‌వేలకు మార్గం సుగమమైందని వరంగల్, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వం పేర్కొంది. వచ్చే ఏడాది వరంగల్ విమానాశ్రయం నుంచి కార్గో సేవలు అందుబాటులోకి - మిగతా3లో



## డిసెంబర్ 9న ఘనంగా విజయ్ దివస్ జరుపుకోవాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- డిసెంబర్ 9న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు.. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఒక రూపం వచ్చింది
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అందరూ బిజీగా ఉన్నందున, గ్రామాల్లో కాకుండా కేవలం నియోజకవర్గ కేంద్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమాలను నిర్వహించాలి
- నియోజకవర్గ కేంద్రాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలి
- డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పార్టీ - మిగతా3లో




## ఇండిగో సంక్షోభం.. రూ.610 కోట్లమేర రీఫండ్ పూర్తి

- ఆ సంస్థ దేశవ్యాప్తంగా 3,000 లగేజీలను డెలివరీ చేసింది
- విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయొద్దు

## ఆ వార్తలన్నీ అబద్ధం.. స్పేస్‌ఎక్స్ నిధుల సమీకరణపై ఎలాన్ మస్క్ క్లారిటీ

- స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల నిధులు సేకరిస్తోందన్న వార్తలు అవాస్తవమన్న మస్క్
- తమకు నాసా సబ్సిడీలు ఇస్తోందనడం పూర్తిగా అబద్ధమని వెల్లడి.. కొన్నేళ్లుగా కంపెనీ లాభాల్లోనే ఉందని స్పష్టీకరణ
- తక్కువ ధరకే అత్యుత్తమ సేవలు అందించి నాసా కాంట్రాక్టులు గెలిచామన్న మస్క్
- ఉద్యోగులు, ఇన్వెస్టర్ల కోసమే స్టాక్ బైబ్యాక్ చేస్తున్నట్లు వెల్లడి



# వారిది వ్యూహాత్మక వివేకం



**లేహ్:** పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా గత మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సంయమనంతో కూడిన ప్రవర్తనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మెచ్చుకున్నారు. ఆదివారం లేహ్(లడఖ్)లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆపరేషన్ సింధూర్' సమయంలో దళాలకు.. దాడులను మరింత తీవ్రతరం చేయగలిగే శక్తి ఉన్నప్పటికీ, వారు ఉద్రిక్తతలను పెంచకుండా, ఉగ్రవాద ముప్పును సమర్థవంతంగా తటస్థీకరిస్తూ, సంయమనాన్ని ఎంచుకున్నారన్నారు. ఈ విధంగా వారు శౌర్యం, వ్యూహాత్మక వివేకం రెండింటినీ ప్రదర్శించారని సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ దళాలు, పౌర పరిపాలన, సరిహద్దు ప్రాంతాలలో.. ముఖ్యంగా లడఖ్‌లోని పౌరుల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకమని, ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుందన్నారు. ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలని ఆయన ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి సరిహద్దు ప్రాంతాలలో మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు కూడా ఒక కారణమని రక్షణ మంత్రి తెలిపారు. కనెక్టివిటీ రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రియల్-టైమ్ నిఘా, ఉపగ్రహ మద్దతు, జాతీయ భద్రతకు వెన్నెముకగా ఉండే లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లు ఆపరేషన్ సింధూర్‌ను సక్సెస్ చేశాయన్నారు. లడఖ్‌తో సహా సరిహద్దు ప్రాంతాలలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేయడం అనేది సైనిక కార్యకలాపాలకు మాత్రమే కాకుండా, పౌర జీవితానికి, ఆర్థిక వృద్ధికి కూడా మద్దతునిస్తుందని అన్నారు. కాగా 2025-26 రెండవ త్రైమాసికంలో భారతదేశం 8.2 శాతం డీజీడీపీ వృద్ధిని సాధించడంలో మెరుగైన కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలు దోహదపడ్డాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గత ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో 26 మంది మృతిచెందారు. వీరిలో పర్యాటకులు అధికంగా ఉన్నారు. ఈ దాడి దేశంలో తీవ్ర కలకలం రేపింది. దీనికి ప్రతిస్పందనగా, భారత సాయుధ దళాలు మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించాయి. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని పలు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి.

# విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్




ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ భారీ సంఖ్యలో విమానాలను రద్దు చేస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు నోటీసులు జారీ చేసిన ఒక రోజు వ్యవధిలోనే, తాజాగా ఆదివారం ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు కూడా షోకాజ్ నోటీసు ఇచ్చింది. విమాన సిబ్బంది పనివేళలు, విశ్రాంతి సమయాలను నియంత్రించే కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలను సజావుగా అమలు చేయడానికి సరైన ఏర్పాట్లు చేయడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన నోటీసులో స్పష్టం చేసింది. ప్రణాళిక, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో తీవ్రమైన లోపాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంది. ఈ వైఫల్యం వల్ల ఇండిగో సంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937లోని రూల్ 42ఏతో పాటు సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్‌లోని పలు నిబంధనలను ఉల్లంఘించినట్లు డీజీసీఏ గుర్తించింది. విమానాలు రద్దయినప్పుడు ప్రయాణికులకు నిబంధనల ప్రకారం అవసరమైన సహాయం, సౌకర్యాలు కల్పించడంలో కూడా విఫలమైందని తెలిపింది. ఈ ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని అకౌంటబుల్ మేనేజర్‌ను డీజీసీఏ ఆదేశించింది. గడువులోగా స్పందించకపోతే అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరోవైపు, తాము రోజుకు 1,500 విమానాలు నడుపుతున్నామని, 95 శాతం నెట్‌వర్క్‌ను పునరుద్ధరించామని ఇండిగో ప్రకటించింది. అయినప్పటికీ, ఆదివారం కూడా దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమానాలు రద్దవడంతో ప్రయాణికుల కష్టాలు కొనసాగుతున్నాయి.

**డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం: ఇండిగో**

ఇటీవల భారీ అంతరాయాలతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. తన కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తోంది. తమ సేవల్లో స్థిరమైన, బలమైన మెరుగుదల కనిపిస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యకలాపాలను పునరుద్ధరించే పనుల్లో వేగం పెంచామని, పరిస్థితిని చక్కదిద్దుతున్నామని పేర్కొంది. శనివారం సుమారు 1,500 విమానాలు నడపగా, ఆదివారం ఆ సంఖ్యను 1,650కి పైగా పెంచినట్లు ఇండిగో వెల్లడించింది. కేవలం 30 శాతంగా ఉన్న విమానాల సమయపాలన ఒక్కరోజులోనే 75 శాతానికి మెరుగుపడిందని వివరించింది. గత రెండు రోజులుగా తమ నెట్‌వర్క్‌ను స్థిరీకరించేందుకు పలు కీలక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు ముందుగానే అందిస్తున్నామని, దీనివల్ల వారి ఇబ్బందులు తగ్గుతున్నాయని పేర్కొంది. రిఫండ్‌లు, బ్యాగేజీ సంబంధిత ప్రక్రియలు కూడా పూర్తి సామర్థ్యంతో సజావుగా సాగుతున్నాయని స్పష్టం చేసింది. తొలుత అంచనా వేసిన దానికంటే ముందుగానే, అంటే డిసెంబర్ 10 నాటికే కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేసింది. అయినప్పటికీ, ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు తమ వెబ్‌సైట్‌లో ఫ్లైట్ స్టేటస్‌ను సరిచూసుకోవాలని సూచించింది. గత కొన్ని రోజులుగా కలిగిన అసౌకర్యానికి మరోసారి క్షమాపణలు చెబుతూ.. ప్రయాణికుల సహనానికి, ఉద్యోగుల కృషికి కృతజ్ఞతలు తెలిపింది. పూర్తి సాధారణ స్థితికి వేగంగా చేరుకునేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని ఇండిగో ప్రతినిధి వివరించారు.

# ట్రావెల్ కష్టాలకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక రైళ్లు

**న్యూఢిల్లీ:** ఇండిగో సంక్షోభం ఆరో రోజైన ఆదివారంనాడు కూడా కొనసాగుతుండటం, 650 విమానాలు రద్దుకావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు పలు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. బాధిత ప్రయాణికులకు ఆదుకునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది. అత్యవసర చర్యలు చేపట్టింది. అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది. ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను చేర్చనుంది. ఇందులో భాగంగా సోమవారంనాడు పలు రూట్లలో ప్రత్యేక రైళ్ల సేవలను అందిస్తున్నట్టు ఈశాన్య సరిహద్దు రైల్వే (ఔఈఖీ) ప్రకటించింది.

**డిబ్రూగఢ్-న్యూఢిల్లీ ప్రత్యేక రైలు**

వివిధ రూట్లలో పలు క్లాసులకు అదనపు బోగీలను చేరుస్తున్నట్టు ఎన్ఎఫ్ఆర్ సీపీఆర్ఓ కపింజల్ కిషోర్ శర్మ తెలిపారు. ఇండిగో విమానాల రద్దు దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సోమవారంనాడు రెండు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని, ఒక రైలు డిబ్రూగఢ్ నుంచి న్యూఢిల్లీ వరకూ, మరో రైలు గౌహతి నుంచి హౌరా వరకూ వెళ్తుందని చెప్పారు. దీనికి అదనంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 18 వేర్వేరు రైళ్లను నడుపుతున్నామని చెప్పారు. వివిధ సెక్టార్లలో ఈ రైళ్లు నడుస్తాయని అన్నారు. ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు. ఏ ట్రైన్‌కు అదనపు బోగీలను చేర్చారనే సమాచారం కూడా తెలుసుకోవచ్చు.




**89 ప్రత్యేక రైళ్లు**

కాగా, రాబోయే మూడు రోజుల్లో అన్ని జోన్లలో 89 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు భారతీయ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పాట్నా, హౌరా తదితర ప్రధాన నగరాల్లోని రైళ్ల రద్దీ పరిస్థితిని విశ్లేషించిన రైల్వే మంత్రిత్వ శాఖ ఈ సత్వర చర్యలు తీసుకుంది. సెంట్రల్ రైల్వే 14, నార్తర్న్ రైల్వే 10 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ప్లాన్ చేసింది. పరిస్థితులను సమీక్షించి అవసరమైతే మరిన్ని రైళ్లను కూడా నడపనుంది. ఇతర జోన్‌లు కూడా తమ షెడ్యూల్‌తో పాటు ప్రత్యేక రైళ్లకు

## ఈ-పాన్ కార్డు పేరిట మోసాలు... ఫ్యాక్ట్ చెక్ ఇదిగో!




ఈ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోమంటూ వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్ పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని ఆదాయ పన్ను శాఖ హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత మెయిల్స్‌ను నమ్మవద్దని, వాటికి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సహకారంతో ఆదివారం ఒక ఫ్యాక్ట్-చెక్ హెచ్చరికను జారీ చేసింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో పంపే ఈ-మెయిల్స్‌లో ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు లేదా క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతాల వంటి ఆర్థిక సమాచారాన్ని అడగబోమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు పంపే "వ-ఖంఔ కార్డు డౌన్‌లోడ్‌కు దశలవారీ సూచనలు" అనే నమూనా ఈ-మెయిల్ స్క్రీన్‌షాట్‌ను కూడా పీఐబీ విడుదల చేసింది. అనుమానాస్పద ఈ-మెయిల్స్ వస్తే వాటిని తెరవొద్దని, వాటిలోని అటాచ్‌మెంట్లను క్లిక్ చేయవద్దని శాఖ సూచించింది. ఆ అటాచ్‌మెంట్లలో కంప్యూటర్‌ను పాడుచేసే ప్రమాదకరమైన మాల్‌వేర్ ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ పొరపాటున లింక్‌పై క్లిక్ చేసినా, ఎలాంటి రహస్య సమాచారాన్ని నమోదు చేయవద్దని హెచ్చరించింది. అలాంటి ఫిషింగ్ ఈ-మెయిల్స్ వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులను కోరింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో మెయిల్ వస్తే, ఆ వివరాలను కు... ఇతర సంస్థల పేరుతో వస్తే ఫార్వార్డ్ చేయాలని తెలిపింది. ఫిర్యాదు చేసిన తర్వాత ఆ మెయిల్‌ను డిలీట్ చేయాలని సూచించింది. అలాగే, తమ కంప్యూటర్లలో యాంటీ-వైరస్, యాంటీ-స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సలహా ఇచ్చింది.

## ఇండిగో సంక్షోభం..
## రూ.610 కోట్లమేర రీఫండ్ పూర్తి




**ఇంటర్నెట్ డెస్క్:** రద్దయిన, ఆలస్యమైన 'ఇండిగో' విమానాల టికెట్ల రీఫండ్‌కు సంబంధించి ఇప్పటివరకు రూ.610 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్లు పౌర విమానయానశాఖ ప్రకటించింది. ప్రయాణికులకు సంబంధించి శనివారం నాటికి ఆ సంస్థ దేశవ్యాప్తంగా 3,000 లగేజీలను డెలివరీ చేసిందని వెల్లడించింది. విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయొద్దని తెలిపింది. పరిస్థితులు వేగంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పేర్కొంది. టికెట్ల రీఫండ్ ప్రక్రియను ఆదివారం సాయంత్రం నాటికి పూర్తి చేయాలని, లగేజీని రెండు రోజుల్లో డెలివరీ అయ్యేలా చూడాలని కేంద్రం శనివారం ఇండిగోను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా చెల్లింపులు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇండిగో ఇప్పటికే ప్రకటించింది. సంక్షోభం నుంచి బయటపడటంతో పాటు సర్వీసుల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకునేందుకు.. సీఈవో, బోర్డు సభ్యులు కలిసి క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. విమాన కార్యకలాపాల పునరుద్ధరణ విషయంలో దశలవారీగా పుంజుకుంటున్నట్లు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఆదివారం పరిస్థితి మరింత మెరుగుపడిందని, 1650 విమానాలు నడుపుతున్నట్లు వెల్లడించారు. సంస్థ 'ఆన్ టైమ్ పెర్ఫార్మెన్స్' నేడు 75 శాతంగా ఉండే అవకాశం ఉందని సిబ్బందికి పంపిన వీడియో సందేశంలో చెప్పారు. 138 విమానాశ్రయాల్లో 137 చోట్ల సేవలందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు వేగవంతమైన చర్యలు తీసుకున్నట్లు పౌరవిమానయానశాఖ సైతం స్పష్టం చేసింది.

## ఆ వార్తలన్నీ అబద్ధం..
## స్పేస్‌ఎక్స్ నిధుల సమీకరణపై ఎలాన్ మస్క్ క్లారిటీ



టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ తన అంతరిక్ష సంస్థపై వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల విలువతో నిధులు సమీకరిస్తోందని, అలాగే నాసా నుంచి సబ్సిడీలు పొందుతోందని వచ్చిన కథనాల్లో ఏమాత్రం నిజం లేదని ఆదివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో వరుస పోస్టులు చేశారు. స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల భారీ విలువతో సెకండరీ షేర్ల అమ్మకానికి సిద్ధమవుతోందని ఇటీవల 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తలపై మస్క్ స్పందిస్తూ, "స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల నిధులు సమీకరిస్తోందని మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇది నిజం కాదు. మా కంపెనీ చాలా ఏళ్లుగా లాభాల్లో ఉంది. ఉద్యోగులు, ఇన్వెస్టర్లకు నగదు లభ్యత కల్పించేందుకు ఏడాదికి రెండుసార్లు స్టాక్ బైబ్యాక్ చేస్తుంటాం" అని స్పష్టం చేశారు. నాసా సబ్సిడీల అంశాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. "వచ్చే ఏడాది మా ఆదాయంలో నాసా వాటా 5 శాతం కన్నా తక్కువే ఉంటుంది. మాకు నాసా సబ్సిడీలు ఇస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. అత్యుత్తమ ఉత్పత్తిని, అతి తక్కువ ధరకు అందించడం వల్లే మేము నాసా కాంట్రాక్టులు గెలుచుకున్నాం. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే విషయంలో నాసా భద్రతా ప్రమాణాలను అందుకున్న ఏకైక సంస్థ ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ మాత్రమే" అని మస్క్ అన్నారు. స్టార్‌షిప్, స్టార్‌లింక్ ప్రాజెక్టులలో సాధిస్తున్న పురోగతి ఆధారంగానే కంపెనీ విలువ పెరుగుతుందని ఆయన తెలిపారు. కాగా, స్పేస్‌ఎక్స్ గత వారం కాలిఫోర్నియా నుంచి 28 స్టార్‌లింక్ శాటిలైట్లను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఏడాది ఫాల్కన్ 9 రాకెట్‌తో ఇది 156వ ప్రయోగం కావడం విశేషం.

## 32 ఏళ్ల తర్వాత.. షాంఘైలో
## కొత్త భవనంలోకి భారత కాన్సులేట్



చైనాలోని షాంఘైలో భారత కాన్సులేట్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఆ దేశంలో ప్రధాన వాణిజ్య కేంద్రం ప్రాంతంలోకి మారడం మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి. చాంగ్‌నింగ్ జిల్లాలోని ప్రముఖ డానింగ్ సెంటర్‌లో ఉన్న అత్యాధునిక చాన్సరీ బల్డింగ్‌లో 1436 చ.మీ విస్తీర్ణంలో ఉన్న కాన్సులేట్ కేంద్రాన్ని చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ అధికారులు, విదేశీ దౌత్యవేత్తలు, భారత ప్రతినిధులు సహా దాదాపు 400 మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. చైనా తూర్పు ప్రాంతంలో భారత్‌కు చెందిన అనేక వ్యాపార సంస్థలున్నాయి. ఇక్కడి వారికి ఈ షాంఘై కాన్సులేట్ సేవలందించనుంది. 1992 నుంచి షాంఘై ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్‌లో ఈ కార్యాలయం కొనసాగుతోంది. ప్రస్తుత కార్యాలయం పాతదానికంటే రెట్టింపు విస్తీర్ణంలో ఉందని అధికారులు వెల్లడించారు. భారత్ విదేశాంగశాఖ, స్థానిక అధికారులకు షాంఘైలోని భారత కాన్సులర్ జనరల్ ప్రతీక్ మథ్యూర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# రెండేళ్ల పురోగతిపై ప్రభుత్వం నివేదిక

-మొదటిపేజీ తరువాయి

రానున్నాయని వెల్లడించింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ – 2047 నేపథ్యంలో రహదారులు – భవనాల శాఖ పరిధిలో రెండేళ్ల పురోగతిపై విడుదల చేసిన నివేదికలో ప్రభుత్వం పలు అంశాలను వివరించింది. 'యాదగిరిగుట్ట, నల్గొండలోని హనుమాన్? కొండ, నాగార్జునసాగర్, మంథని రామగిరి కోటకు రోప్‌వేలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. వీటితో పాటు కొత్త ఎక్స్?ప్రెస్? వేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో సరకు రవాణాలో వేగం పెరిగి, లాజిస్టిక్ ఖర్చులు తగ్గుతాయ'ని ప్రభుత్వం పేర్కొంది.

**నివేదికలోని ముఖ్యాంశాలిలా :**

తెలంగాణ రైజింగ్ – 2047 ప్రణాళికకు అనుగుణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.60,799 కోట్లతో ప్రకటించిన భారీ ప్రాజెక్టులు అభివృద్ధికి ఊతమిస్తాయని భావిస్తున్నాం.

'మిర్రర్ స్మూత్' రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాం. హ్యామ్ పద్ధతిలో 419 రోడ్లను రూ.11,399 కోట్లతో 32 ప్యాకేజీలుగా అభివృద్ధి చేయనున్నాం.

హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్?లను సరిదిద్దేందుకు రూ.288 కోట్లతో చేపట్టనున్న పనులు ఆమోదం పొందాయి. సుమారు రూ.10,400 కోట్లతో ఆరు వరుసల రహదారి నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమవుతోంది.

ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు రూ.36 వేల కోట్ల వ్యయమవుతుందని అంచనా వేస్తున్నాం.

హైదరాబాద్ – అమరావతి – మచిలీపట్నం రహదారి ఎలైన్‌మెంట్ నిర్ధారణకు డీపీఆర్ తయారు చేసేందుకు కన్సల్టెంట్ సంస్థ ఎంపికకు టెండర్లు పిలిచాం.



హైదరాబాద్ – శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌లో భాగంగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు రూ.8 వేల కోట్లతో కొత్త కారిడార్ నిర్మాణం చేపట్టనున్నాం.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6,617.86 కోట్ల విలువైన 239 పనులకు అనుమతులు ఇచ్చాం. వీటిలో 1,659 కిలోమీటర్ల రహదారులు, 62 వంతెనలు ఉన్నాయి.

వచ్చే ఏడాది రాష్ట్రంలో జరిగే ఇండియన్? రోడ్? కాంగ్రెస్? సదస్సు ద్వారా కీలక రంగాల్లో పెట్టుబడులు సమకూరడంతో పాటు అభివృద్ధికి బాటలు పడతాయని అంచనా వేస్తున్నాం.

రహదారులు – భవనాల శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత రెండేళ్లలో పెద్దఎత్తున పదోన్నతులు కల్పించాం. ఒకే రోజు 118 మంది ఏఈలకు డీఈలుగా, 64 మంది డీఈలకు ఈఈలుగా ప్రమోషన్లు కల్పించాం.

గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్లలో సుమారు రూ.7 వేల కోట్ల వ్యయంతో కోటి చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టాం. హైకోర్టు భవన సముదాయం, ఆసుపత్రులు, వైద్య కళాశాలల నిర్మాణాలను కొత్త ఏడాదిలో అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

# 'అసెంబ్లీ తీరు ఇంత ఘోరమా?' హరీష్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో నిబంధనలకు తిలోదకాలిచ్చేశారని, అసెంబ్లీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని, చివరికి డిప్యూటీ స్పీకర్ నియామకాన్ని కూడా గాలికి వదిలేశారంటూ మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీ నిర్వహణలో చోటుచేసుకున్న తీవ్రమైన వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ స్పీకర్‌కు మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ ప్రతిష్టను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో జరుగుతున్న పొరపాట్లను ఆ లేఖలో ఎండగట్టారు. శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సరైన కారణాలు లేకుండా సభను తరచుగా వాయిదా వేయడం సభా సమయానికి సంబంధించిన రూల్స్‌కు విరుద్ధమని హరీష్ రావు వాపోయారు. సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సభ్యులకు ఉన్న ప్రధాన క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వహణలో నిబంధనలను



ఉల్లంఘిస్తున్నారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సభలో మంత్రుల నుంచి నేరుగా సమాధానం వచ్చే స్టార్డ్ క్వశ్చన్స్ చర్చకు రాకుండా చేస్తున్నారని, తద్వారా రూల్ 38 కల్పించిన ప్రశ్నల సమయ హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను తక్షణమే ప్రస్తావించే జీరో అవర్‌ను కూడా ప్రతిసారి కుదించడం సభా హక్కులను దెబ్బతీయడమేనన్నారు. గత రెండేళ్లుగా అసెంబ్లీలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని, అసెంబ్లీ నిబంధనల ప్రకారం (రూల్ 196, 198) కమిటీలను కచ్చితంగా నియమించాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆ పని చేయడం లేదని హరీష్ రావు ఆరోపించారు. ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ రాజీనామా చేసినప్పటికీ, ఆ కమిటీని తిరిగి ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. రూల్ 8 ప్రకారం డిప్యూటీ స్పీకర్‌ను తప్పనిసరిగా ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. సభలో సభ్యుల హక్కులను పరిరక్షించే ప్రివిలేజ్ కమిటీకి డిప్యూటీ స్పీకరే చైర్మన్‌గా వ్యవహరిస్తారు కాబట్టి, ఆ పదవి ఖాళీగా ఉండటం వల్ల కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని హరీష్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని హరీష్ రావు అసహనం వ్యక్తం చేశారు. గతంలో మణిపూర్ రాష్ట్రానికి చెందిన కైశం మేఘచంద్ర సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఫిరాయింపు పిటిషన్లపై నిర్ణీత గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా హెచ్చరించిందన్నారు. అయితే ఆ తీర్పును పట్టించుకోకపోవడం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# కమీషన్లమయంగా కాంగ్రెస్ సర్కార్: ఎంపీ ధర్మపురి సెటైర్లు

ఢిల్లీ: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమీషన్లమయంగా మారిపోయిందని ఆరోపించారు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్. టోకెన్‌కు ఇంత అని కమీషన్ పెట్టి ఓపెన్‌గా వసూలు చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు. దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ఢిల్లీ వేదికగా.. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ..'ముఖ్యమంత్రి రేవంత్‌కు ప్రజలకు మంచి చేయాలనే కనీస ఉద్దేశం లేదు. లాటరీ తగిలింది.. దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లమయంగా మారింది. టోకెన్‌కు ఇంత అని కమీషన్ పెట్టి ఓపెన్‌గా వసూలు చేస్తున్నారు. గత రెండేళ్లలో 790 మంది రైతుల



ఆత్మహత్యలు చేసుకున్నారు. రెండు లక్షల రుణమాఫీ సరిగా చేయలేదు ఎన్నికలు వచ్చినప్పుడే రైతు భరోసా అంటున్నారు. ఫుట్‌బాల్ ఆడడానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడా?. కేంద్రం నుంచి నిధులు వస్తున్న వాటిని సరిగా వినియోగించడం లేదు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బాగోగులు పట్టించుకోవడం లేదు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులందరూ ఆసుపత్రి పాలవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 50% ఖాళీలు ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.

**బీజేపీలో మేమంతా ఒక్కటే..**

తెలంగాణ బీజేపీ నాయకుల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవు. మేము అంతా ఒక్కటే.. మా మధ్య సఖ్యత ఉంది. బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు నాకు పెద్దన్న లాంటి వారు. ఆయన నాయకత్వంలో పని చేస్తాం. రాష్ట్రంలో పార్టీ బలపడుతుంది. వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి వస్తాము అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పల్‌లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన భట్టి

**హైదరాబాద్:** ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ మ్యాచ్ అంటే ఫుట్‌బాల్ ప్రేమికులు ఊగిపోతారు. హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్ కోసం దేశం నలుమూలల నుంచి ఈ నెల 13న ఉప్పల్ స్టేడియానికి ప్రేక్షకులు భారీగా తరలివస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆయనకు ప్రత్యేక భద్రత వ్యవస్థ ఉంటుందని చెప్పుకొచ్చారు. ఉప్పల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి టీంతో ఫ్రెండ్లీ మ్యాచ్ నేపథ్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని వాటిని పరిశీలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 13న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాట్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి పర్యవేక్షించారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ ఉంది. తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో పాల్గొనేందుకు లియోనల్ మెస్సీ సైతం ఆసక్తి చూపారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్‌బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రత, సౌకర్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకోవాలి. వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలి. ఫ్రెండ్లీ మ్యాచ్ సందర్భంగా ఫుట్‌బాల్ క్రీడా అభిమానులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశాం. ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాట్లను రాచకొండ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అలాగే, గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యక్తులు, సంస్థల అధిపతులు, సీఈవోలు వస్తున్నారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పోలీసులు, హెచ్‌సీఏ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం మెస్సీ.. వచ్చి, వెళ్లే మార్గాలు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర వీఐపీలు వచ్చి వెళ్లే మార్గాలను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు.



మొత్తంగా హాజరవుతున్న అభిమానుల సంఖ్య, సులభంగా వచ్చి వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన గేట్ల సంఖ్య, పార్కింగ్ ప్రాంతాలను పర్యవేక్షించారు. క్రీడా అభిమానుల కోసం మెట్రో, ఆర్టీసీ వంటి రవాణా సంస్థల ద్వారా ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యాలను డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబ పాలన చూశామన్నారు. వారి హయాంలో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని చెప్పారు. దీంతో కాంగ్రెస్ మాయ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారని పేర్కొన్నారు. హస్తం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. ఉచిత బస్సు, సన్న బియ్యం తప్ప మరేవీ అమలు కాలేదన్నారు. "రాష్ట్రంలో గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చిందంతే. దోపిడీ మాత్రం ఆగలేదు. ఏ వర్గంలోనూ మార్పు రాలేదు. పది మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు? రాష్ట్రంలో భూములు అమ్మకపోతే పథకాలు అమలు చేయలేని పరిస్థితి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీలే.. అవి అక్రమాలకు పెద్దపీట వేస్తున్నాయి" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

**'ఏ హామీని అమలు చేశారని విజయోత్సవాలు చేస్తున్నారు'**

నల్లగొండ: ఏ హామీని అమలు చేశారని విజయోత్సవాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏ ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళలకు ఇస్తామన్న ఏ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఈరోజు (ఆదివారం, డిసెంబర్ 7వ తేదీ) నల్లగొండ బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. 'పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌కి ఏ మాత్రం తేడా లేదు. దేవుడిపై ప్రమాణం చేసి హామీలు ఇచ్చిన రేవంత్ ఎన్నింటిని అమలు చేశారో చెప్పాలి, ఒక్క నిరుద్యోగికి కూడా భృతి ఇవ్వలేదు. సన్నబియ్యంలో కేంద్రం 43 రూపాయలు ఇస్తోంది. రాష్ట్ర వాటా కేవలం 15 రూపాయలు మాత్రమే ఇస్తోంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లక్షన్నర కేంద్రం వాట కింద ఇస్తోంది. మహిళలకు ఇస్తామన్న ఏ హామీని అమలు చేయలేదు. ఏ హామీని అమలు చేశారని విజయోత్సవాలు చేస్తున్నారు తెలంగాణలో సింగరేణి నుంచి హైటెక్ సిటీ వరకు విపరీతంగా భూ దందా సాగుతోంది భూములు అమ్మనిదే పూటగడవట్లేదు. మద్యం అమ్మకాలు విపరీతంగా పెంచారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వడం లేదు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం 42 వేల కోట్ల అప్పు ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కేసీఆర్ హయాంలో ఎలా ఉందో ఇప్పుడు అలానే తయారైంది. ?ంగ్రెస్ ఇచ్చిన హామీలను రెండేళ్లలో ఎన్ని అమలు చేసిందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

## నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

-మొదటిపేజీ తరువాయి

కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... 'ఏఇఒంఔఉంఔం ఖీమోఎఔఉ'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

## డిసెంబర్ 9న ఘనంగా విజయ్ దివస్ జరుపుకోవాలి

-మొదటిపేజీ తరువాయి



ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివస్'ను విజయవంతం చేసినట్లుగానే కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా 'విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవాలన్నారు. డిసెంబర్ 9న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు.. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఒక రూపం వచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అందరూ బిజీగా ఉన్నందున, గ్రామాల్లో కాకుండా కేవలం నియోజకవర్గ కేంద్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమాలను నిర్వహించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 9న చేపట్టాల్సిన కార్యక్రమాలను సూచించారు. నియోజకవర్గ కేంద్రాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని, డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని చెప్పారు. పార్టీ కార్యాలయాల వద్ద లేకపోతే ప్రధాన కూడళ్లలో విజయానికి సూచికగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగుర వేయాలన్నారు. కార్యక్రమం అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తు చేయాలన్నారు. కేసీఆర్ దీక్ష ఫలవంతమైన నిమ్స్ (ఔఎఓూ) ఆసుపత్రిలో, గాంధీ ఆసుపత్రిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నగర నాయకత్వం ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. మరో రెండు రోజులు సమయం ఉన్నందున జిల్లా అధ్యక్షులు చొరవ తీసుకొని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా సమన్వయం చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

# ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
# శనిగరం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దూడ శ్రీకాంత్

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దూడ శ్రీకాంత్ ప్రచారం శరవేగంగా కొనసాగుతోంది. ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి ఆకాంక్షలను ఇంటింటికీ తిరుగుతూ తెలుసుకుంటూ మద్దతు సంపాదిస్తున్నారు. ప్రచారంలో మాట్లాడుతూ శ్రీకాంత్ గ్రామ పంచాయతీకి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా రాజకీయాలు లేకుండా చేరేలా తన ఆధ్వర్యంలో పనిచేస్తానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం ద్వంద్వ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రత్యేక హామీలు తన పదవీకాలంలో వ్యక్తిగతంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను శ్రీకాంత్ ఇలా ప్రకటించారు: గ్రామంలో ఎవరి కుటుంబంలోనైనా మరణం సంభవించిన వెంటనే బాధిత కుటుంబానికి ?10,000 ఆర్థిక సాయం ఆడపిల్ల పెళ్లి సందర్భంగా ?10,116 పెండ్లి కానుక అందజేత ఆడపిల్ల పుట్టిన వెంటనే ఆ బాలిక పేరుమీద పోస్టాఫీసులో ?10,000 డిపాజిట్ చేసి ఆడపిల్ల భరోసా కార్డు అందజేత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉచితంగా కాంపిటేటివ్ బుక్స్ అందజేత (ప్రతి విద్యార్థికి తగిన పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ వ్యక్తిగతంగా అందజేస్తానని హామీ) ఈ సంక్షేమ పథకాలు తన పదవీకాలమంతా తప్పకుండా కొనసాగుతాయని శ్రీకాంత్ హామీ ఇచ్చారు. శనిగరం అభివృద్ధి కోసం ప్రకటించిన ప్రణాళికలు ప్రతి వీధికి పక్కా రోడ్లు శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు గ్రామంలో మెడికల్ క్యాంపులు ఆరోగ్య సేవల బలోపేతం యువతకు క్రీడా మైదానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు రైతులకు సాగునీరు, విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాల మద్దతు వృద్ధులు, వికలాంగులు, బాధితులకు సంక్షేమ పథకాలు ం అర్హులందరికీ చేరేలా పర్యవేక్షణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు సంఘాల బలోపేతం ప్రజలకు న్యాయం జరిగేలా, సంక్షేమం అందరికీ చేరేలా, అభివృద్ధి అందరికీ అందేలా పనిచేయడమే నా లక్ష్యం అని దూడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనిగరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల మద్దతు కోరుతూ తన ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు.



# సిపిఎం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**, సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సిపిఎం టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మణుగూరు మండలంలోని ముత్యాలమునగరు, సమితి సింగారం, తిర్లపురం, సాంబయ్య గూడెం, పగిడేరు గ్రామాలలో పర్యటించి నిజాయితీ పాలన అందించే సిపిఎం పార్టీ అభ్యర్థులని సిపిఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పక్కకు పెట్టి దోచుకోని దాచుకోవడం కోసం పోటీ చేసే నాయకుల్ని ఓడించాలని నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీల అభ్యర్థులను మరియు సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారన్నారు. గతంలో గెలిచి గ్రామాల సమస్యలను పట్టించుకోకుండా రోజుకు ఒక పార్టీ మార్చి ధనార్జన కోసం పాకులాడి ప్రజా సమస్యలు గాలికి వదిలేసినటువంటి వారిని ఓడించాలని ప్రజా సమస్యలే లక్ష్యంగా పని చేసి నిత్యం ప్రజల కోసంపోరాడే అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో సిపిఎం ప్రజా ప్రతినిధుల వల్లే మణుగూరు అభివృద్ధి చెందిందని ఇప్పుడు సిపిఎం. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను గెలిపిస్తే మణుగూరు అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. ఈ ప్రచారంలో సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకుడు కొడిశాల రాములు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మడి నరసింహారావు, పిట్టల నాగమణి, నైనారపు నాగేశ్వరరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు తోట పద్మ, కోంద్రు గౌరీ, ఎస్కె కతీజ, యాకూబ్ సారిక, తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నాడేలి రామకృష్ణ నియామకం

గుంటూరులో జరిగిన దక్షిణ భారత స్థాయి సమావేశంలో అధికారిక ప్రకటన

" ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ విభాగానికి నాడేలి రామకృష్ణ నూతన వైస్ చైర్మన్




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** గుంటూరు, డిసెంబర్ ం ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ విభాగ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నాడేలి రామకృష్ణ నియామకాన్ని హ్యూమన్ రైట్స్ బోర్డు నేడు గుంటూరు నగరంలో ఘనంగా ప్రకటించింది. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, అవినీతి నిర్మూలన వంటి కీలక రంగాల్లో ఆయన సేవలను గుర్తిస్తూ ఈ బాధ్యత ఇవ్వబడినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గుంటూరు నగర డిప్యూటీ మేయర్ సజీలా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశానికి హ్యూమన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు, నేషనల్ డైరెక్టర్ పవన్ కుమార్, ప్రముఖ సభ్యులు తిరుపతయ్య, వెంకట శివరామకృష్ణ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హ్యూమన్ రైట్స్ కమిటీ ప్రతినిధుల సమక్షంలో, ఏకగ్రీవంగా జరిగిన నిర్ణయంతో రామకృష్ణను ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లీగల్ అడ్వైజర్లు, జనరల్ సెక్రటరీలతో పాటు హ్యూమన్ రైట్స్ వింగ్ సభ్యులు రామకృష్ణకు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తాను. అవినీతివిరుద్ధ పోరాటాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించి, బలమైన వ్యవస్థను నిర్మించడానికి కృషి చేస్తాను" అని తెలిపారు. నాడేలి రామకృష్ణ నియామకం రాష్ట్ర హ్యూమన్ రైట్స్ విభాగంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. సంస్థ కార్యాచరణ మరింత విస్తృతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణికి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లి

రిజర్వు అనుబంధ కంపెనీలను లాభదాయకంగా నిర్వహించాలని సూచించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ మరియు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయించింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ లకీ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశంలో సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ ప్రత్యేక చొరవ, కృషితో ఈ రెండు అనుబంధ కంపెనీలను ఏర్పాటు దిశగా పేర్లను రిజర్వు చేసుకునే ప్రక్రియ పూర్తయింది. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాస్తూ సింగరేణి సంస్థ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం మీద చూస్తే గత 13 దశాబ్దాలుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో మాత్రమే నడుస్తున్న కంపెనీ ఇప్పుడు మరో రెండు అనుబంధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని భావిస్తున్నారు.




# శ్రీ కనక దుర్గమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

జాతర మహోత్సవాలకు 10,116 రూపాయలు విరాళం

**బిగోకవరం సామాన్యుడి అస్త్రం కోరుకొండ మండలంబీ** మదురుపూడి గ్రామంలోని ఆదివారం ప్రారంభమైన శ్రీ కనక దుర్గమ్మవారి 36వ జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గజా మాలతో సత్కరించారు. మహిళలు హరతులు పట్టి, ఘన స్వాగతం పలికారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలకు కంబాల శ్రీనివాసరావు 10,116 సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సాంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. ప్రతి ఆలయాల వద్ద కూడా పూజలు, ఉత్సవాలు, అన్నసమారాధన కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం విరాళాలు ఇస్తూనే ఉంటానన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పేదల అభివృద్ధికి ముందు, ముందు అనే కార్యక్రమాలు నిర్వహిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, నాగ రమేష్, వీరాంజలి, కర్రి మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహ మూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తిరుమల నాదుని సాయి వెంకటేశ్వరరావు, బత్తిన త్రిమూర్తులు, ఏసురాజు, సూర్యప్రకాశ్, సాయి ప్రకాశ్ దోసపాటి నాని, అన్నవరం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## జనగామండ ఎల్లంల గ్రామంలో రెండో వార్డ్ మెంబర్ గా ఏదునూరి ప్రదీప్ ఏకగ్రీవ ఎన్నిక

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ మండల ఎల్లంల గ్రామంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో రెండో వార్డ్ మెంబర్ ఏదునూరి ప్రదీప్ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది అతి చిన్న వయసులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసినా ప్రదీప్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా చేసినందుకు రెండో వార్డ్ సభ్యులు మరియు మా బాబాయ్ ఏదునూరి తిరుమలేష్ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను నా వార్డులోని ఎ సమస్యనైనా పరిష్కరించడానికి ముందు వరుసలో ఉంటానని తెలుపుతున్నాను గ్రామం అభివృద్ధి కొరకు అనుక్షణం పాటుపడుతాను ఈ అవకాశం కల్పించినందుకు గ్రామంలో ఉన్న పెద్దలందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను



## జనగామ అమ్మ క్యాంటీన్

**సామాన్యుడి అస్త్రం జనగామ** నూనెముంతల సోమనర్సయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య నూనెముంతల పద్మ, కూతుర్లు అల్లుళ్లు ఎం శిరీష, దయాసాగర్ ఎం అనూష రామ్ కిషోర్ బి మౌనిక అనిల్ కుమార్ కే ప్రియాంక భరద్వాజ్ సహకారంతో ఈరోజు జనగామ మాతా శిశు ఆసుపత్రి యందు మాతృమూర్తులకు మహా అన్న సమర్పణ నిర్వహించి ఘనంగా నూనె ముంతల సోమనర్సయ్య ని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమరాజు మాట్లాడుతు ఈరోజు నూనె ముంతల సోమ నరసయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా స్మరించుకున్నారు ఈ సందర్భంగా ప్రజలు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మహా అన్న సమర్పణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు , పల్లె హరీష్ , ఎండి అజిత్, ఎండి అప్రోచ్, ఎండి యాకుబ్ ,గునిగంటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన సిపిఐ కాంగ్రెస్ నాయకులు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నర్మెట మండలం కన్నెబోయిన గూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కన్నెబోయిన గూడెం సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటబోయిన కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ బీసీ యువ నాయకులు రాజబోయిన రమేష్ . కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ నాయకులు కాటబోయిన సిద్దులు ,రాజబోయిన శ్రీశైలం. డిండిగాల మల్లయ్య. పండుగ లింగం.తదితరులు పార్టీలో చేరారు

## బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల హెడ్‌క్వార్టర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కామిడి యాఖం రెడ్డి ఇటీవలే బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేటలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి యాఖం రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## బీజేపీ మద్దతుతో సముద్రాల మొగిలి గెలుపే భీంపల్లికి అభివృద్ధి దారి, భూపతి ప్రవీణ్

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** భీంపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి సముద్రాల మొగిలి,ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని ఆయన అన్నారు. లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అంటూ ప్రజలను కోరిన ప్రవీణ్, "సముద్రాల మొగిలి గెలుపుతో భీంపల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. రేపు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఆశీస్సులతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. గ్రామ సమస్యలపై అవగాహన కలిగి, ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడు సముద్రాల మొగిలి అని కొనియాడిన ఆయన, ప్రజలు మార్పును కోరుకుంటే బీజేపీ అభ్యర్థికే మద్దతు పలకాలని సూచించారు. భీంపల్లి భవిష్యత్తు అభివృద్ధికి ఈ ఎన్నికలు కీలకమని తెలిపారు



# ఓటర్ల లిస్ట్ మ్యాపింగ్‌పై దృష్టి

**: శివలింగపురం 280, 281 పోలింగ్ కేంద్రాల్లో సీఎంఆర్వో సమీక్ష**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026 లో భాగంగా 2002 ఓటర్లను 2025 లో ఉన్న ఓటర్ల లిస్ట్ తో సర్పిపోల్చి ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చేసేందుకు అనుసరించే మ్యాపింగ్ ప్రక్రియను బిఎల్వోలు సకాలంలో పూర్తి చేయాలి. 28బి అరకు వాలీ(ఎస్ టి.)నియోజకవర్గం, అనంతగిరి మండలం, కొత్తూరు పంచాయతీ శివలింగపురం గ్రామంలో ఉన్న 280 మరియు 281 పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సరళి పరిశీలన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ – వివేక్ యాదవ్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) డిసెంబర్ 07: పోలింగ్ కేంద్రాలలో 2002 బి 2025 ఓటర్ల జాబితా ఆధారంగా ఓటర్లను అనుసంధానించి మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో శత శాతం పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ ఐ ఎ ఎస్,ఆదేశించారు. ఆదివారం అరకు నియోజక వర్గంలో అనంతగిరి మండలంలో కొత్తూరు పంచాయతీ శివలింగాపురం గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల నందు ఉన్న పోలింగ్ కేంద్రాలు 280 మరియుబ్281( పోలింగ్ బూత్ ) పరిశీలించి, బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ వో ) లతో మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా బి ఎల్ వో లు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్ లను ఏ విధంగా మ్యాపింగ్ చేస్తున్నారో విధానాన్ని తెలుసుకున్నారు. మ్యాపింగ్ చేసే విధానాన్ని 2002 సంవత్సర ఓటర్ల జాబితాతో సరి పోలుస్తూ 2025 ఉండే ఓటర్లను మ్యాపింగ్ చేయడం కోసం బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో ఎలా పనిచేస్తున్నారో పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు మ్యాపింగ్ చేయకుండా ఏ ఒక్క పోలింగ్ కేంద్ర పరిధి ఉండకూడదని మరియు అందరూ మ్యాపింగ్ ద్వారా పోలింగ్ కేంద్రానికి అనుసంధాన మవ్వాలన్నారు. ప్రోగెని మ్యాపింగ్,ద్వారా ఓటర్లను వారి బంధువులను మ్యాపింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు . 280 పోలింగ్ కేంద్రము బిఎల్ఓ 60 శాతానికి పైగా ఓటర్లను మ్యాపింగ్ చేసినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. బూత్ ఏజెంట్లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే నియోజవర్గ స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, బి ఎల్ ఓ,లకు సహకరించాలని, 18సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా ఓటర్లను నమోదు చేసే ప్రక్రియ నిరంతరంగా చేపట్టాలని, మరణించిన ఓటర్లను, శాశ్వత



వలస అయిన ఓటర్లను అత్యంత శ్రద్ధ వహించి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి విధి విధానాలకు అనుగుణంగా వాటిని తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ్ ఆర్డివో మరియు అరకు నియోజకవర్గ ఈఆర్వో ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, అనంతగిరి, అరకు మండలాల తహశీల్దార్లు ఏం . వీరభద్రాచారి, కుమార స్వామిలతో పాటు ఎలక్షన్ సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లన్నీ మనకే పడాలే..

**ఓటర్ల మద్దతుకు అభ్యర్థుల ఆరాటం ?**
**ఖర్చుకు ఏమాత్రం వెనుకాడని వైనం ?**
**మందు, విందులతో పల్లెల్లో సందడి ?**
**ఊపందుకున్న 'పంచాయతీ' ప్రచారం**



కైలాస్‌నగర్: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం జిల్లాలో ఏ ఊరికెళ్లినా గ్రామ రాజకీయాలపైనే చర్చ నడుస్తోంది. తొలి, మలి విడత ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు ఖరారు కావడంతో ప్రచార పర్వం ఊపందుకుంది. సర్పంచ్ బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. నిన్న, మొన్నటి వరకు చూసీచూడనట్లు పట్టించుకోకుండా వెళ్లిన వారు ప్రస్తుతం ఓటర్లను ఆపి మరీ పలకరిస్తున్నారు. లేని పోని ప్రేమలు ఒలకబోస్తూ ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. తమను సర్పంచ్‌గా గెలిపిస్తే మీరు అడిగిన పనులన్నీ చేసి పెడుతామని హామీ ఇస్తున్నారు. ఇంట్లోని ఓట్లన్నీ వేయాలని కోరుతున్నారు. అందుకు ఏం చేయమన్నా చేస్తామని నమ్మబలుకుతున్నారు. ముఖ్యంగా యువతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వారి మద్దతు కూడగట్టి ప్రచారం జో రుగా సాగిస్తే గెలుపు సునాయసమవుతుందనే ఉద్దేశంతో వారిని మందు, విందులతో ముంచెత్తుతున్నారు. అందుకు అవసరమైన డబ్బులను ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపిస్తున్నారు. క్రీడా కిట్లు అందిస్తున్నారు. విహారయాత్రలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చులన్నింటినీ సమకూర్చుతామని వారిని మచ్చిక చేసుకుంటున్నారు. మహిళల ఆశీర్వాదం పొందే ప్రయత్నం చేస్తున్నారు. వారిని ప్రసన్నం చేసుకుంటే ఆ ఇంట్లోని ఓట్లన్నీ మనకే వస్తాయనే ధీమాతో వారి అనుగ్రహం కోసం ఆరాటపడుతున్నారు. అలాగే తమతమ సామాజిక వర్గాల ఓటర్ల పై గురి పెడుతున్నారు. గంపగుత్తగా ఓట్లు రాబట్టుకుంటే గెలుపు ఖాయమనే భావనతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయా సామాజిక వర్గాల్లో పలుకుబడి కలిగిన పెద్ద మనుషులను మధ్యవర్తులుగా ఉంచి తమ సామాజిక ఓటర్లకు గాలం వేస్తున్నారు. వారికి మందు, విందు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఓట్లన్నీ పడాలంటూ వారడిగినంత ముట్టజెబుతు న్నారు. ఆలయాలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు తమవంతు ఆర్థిక చేయూతనం దిస్తున్నారు. తమను గెలిపిస్తే భవిష్యత్‌లో ఏం కావాలన్నా చేసి పెడతామని భరోసానిస్తున్నా రు. ఇలా ఖర్చుకు ఏమాత్రం వెనుకాడకుండా తమ చేతిచమురు వదిలించుకుంటున్నారు. నిన్న, మొన్నటి వరకు బరిలో ఉంటామని చెబుతూ వచ్చిన అభ్యర్థులు గుర్తులు ఖరారు కావడంతో వాటిని ఓటర్ల వద్దకు చేర్చి, వారిని ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబీకులూ గ్రామంలోని ప్రతీ ఇంటిని పలుసార్లు సందర్శిస్తూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓట్లు ఏ విధంగా రాబట్టుకోవాలి, ఎవరి మద్దతు కూడగడితే మెజార్టీ ఓట్లు తమకు వస్తాయంటూ జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. దీంతో పల్లెల్లో పంచాయతీరాజకీయ ప్రచారపర్వం జోరుగా సాగుతోంది.

# మేడారం జాతర సమయానికి రాజన్న దర్శనం అనుమానమే!

కరీంనగర్: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ పునర్‌నిర్మాణ ప్రక్రియకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. వీలైనంత వేగంగా ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని తెప్పించిన బాహుబలి యంత్రం వెనక్కి వెళ్లడంతో అధికారుల లక్ష్యం నెరవేరేలా కనిపించడం లేదని స్థానికులు అంటున్నా రు. గుడి ఆధునీకరణ, అభివృద్ధి, విస్తరణలో భాగంగా ఇప్ప టికే పలు నిర్మాణాలు కూల్చేశారు. నూతన నిర్మాణాల కోసం పనులు కూడా మొదలయ్యాయి. ఇక్కడే అధికారులకు ఆటం కాలు ఎదురయ్యాయి. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా గుడి చుట్టూ నూతనంగా దాదాపు 76 పిల్లర్లతో (ఫైల్ ఫౌండేషన్ ప్లాన్‌తో ప్లింత్ భీమ్‌ల విధానం) నిర్మాణానికి ప్లాన్ రూపొందించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత వేగంగా గుడిని పునర్‌నిర్మించాలని ఆర్‌అండ్‌బీ అధికారులు భావించారు. ఇందుకోసం భారీ యంత్రాన్ని తీసుకువచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ యంత్రంతో ఇక్కడ పనిచేయలేని పరిస్థితులు తలెత్తాయి. దీంతో ఆలయ నిర్మాణం పనుల్లో జాప్యం తప్పదని తెలుస్తోంది.





**ఏం జరిగిందంటే?**

గుడి కోసం పిల్లర్లను వేగంగా భూమి లోపల నేరుగా నాటుకుంటూ నిర్మించే భారీ బాహుబలి యంత్రాన్ని ప్రత్యేక వాహనంలో తెప్పించారు. తీరా యంత్రాన్ని ఇక్కడికి తీసుకొచ్చి పిల్లర్ల పని ప్రారంభించాక మట్టి కుంగిపోవడం, జారిపోవడం మొదలైంది. దీంతో ఈ యంత్రం ఇక్కడ పనికిరాదని అధికారులు నిర్ధారణకొచ్చారు. చేసేది లేక చెన్నై నుంచి తెప్పించిన భారీ బాహుబలి యంత్రాన్ని తిప్పి పంపించారు. ఫలితంగా ఇంతకాలం యంత్రంతో పిల్లర్ల నిర్మాణం వేగంగా చేపట్టవచ్చని రూపొందించుకున్న ప్లాన్ మారిపోయింది. అధికారులు ఇప్పుడు పిల్లర్లను నిర్మించేందుకు సాధారణ పద్ధతి ప్రకారమే కందకాలు తవ్వే పనిలో నిమగ్నమయ్యారు. వాస్తవానికి బాహుబలి యంత్రంతో పనులు వేగంగా జరిగితే, మేడారం జాతర సమయానికి స్వామి వారి దర్శనాలు ఏర్పాటు చేయాలని భావించారు. కానీ, ఇప్పుడు యంత్రం తరలిపోవడంతో పనుల్లో జాప్యం ఖాయంగా కనిపిస్తోంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఈఈ శాంతయ్యను వివరణ కోరగా.. బాహుబలి యంత్రాన్ని సాంకేతిక కారణాలతో వెనక్కి పంపిన మాట వాస్తవమేనన్నారు. ఇప్పుడు కందకాలు తవ్వుతున్నామని, తాజా పరిస్థితుల్లో నిర్మాణ ప్లానింగ్, అంచనాలు కూడా మారతాయని వివరించారు.

**మేడారం జాతరలోపు రాజన్న దర్శనం అనుమానమే..**

మాస్టర్‌ప్లాన్, ఆలయ విస్తరణలో భాగంగా అధికారులు గత నెల 13వ తేదీ నుంచి రాజన్న దర్శనాలు నిలిపివేశారు. ఆలయ ప్రధాన ద్వారం చుట్టూ ఇనుపరేకుల వలయం ఏర్పాటు చేశారు. ప్రత్యామ్నాయంగా భీమన్న ఆలయంలో దర్శనాలు, కోడెమొక్కులు చెల్లించడానికి ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీడీఏ)కి వైస్‌చైర్మన్‌గా కలెక్టర్ వ్యవహరించాలి. ప్రస్తుతం రాజన్నసిరిసిల్లకు పూర్తిస్థాయి కలెక్టర్ లేరు. అదనపు కలెక్టర్‌కే ఇన్‌చార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. అయితే సర్పంచ్ ఎన్నికల హడావుడిలో కలెక్టర్ తలమునకలయ్యారు. దీంతో ఈ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారని సమాచారం. త్వరలో మేడారం జాతర రాబోతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తొలుత రాజన్నను దర్శించుకునేందుకు వస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి మేడారం జాతర ప్రారంభమయ్యేలోగా రాజన్న దర్శనాలు దాదాపు అనుమానమేనని స్థానికులు అంటున్నారు.

## డీసీపీ చేతుల మీదగా విజేతలకు బహుమతి ప్రధానం





**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామలో గుడాల భూమయ్య జ్ఞాపకార్థం గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 ఛాంపియన్‌షిప్ పోటీలు స్థానిక ఎన్ఎమ్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో 20 పాఠశాలలకు చెందిన 101 మంది విద్యార్థులు పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో అగ్రస్థానం పొందిన విద్యార్థులకు డీసీపీ చేతుల మీదగా సైకిళ్లు బహుమతులుగా అందజేయడంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు జిసిడిఓ గౌస్య బేగం పాల్గొన్నారు. విజేతల వివరాలు: అండర్ 9: ఆర్. నిహాల్ సెయింట్ మేరీస్ హై స్కూల్ అండర్ 10: పి. అభినవ్ సెయింట్ ఆన్స్ హై స్కూల్ అండర్ 11: కే. సహస్ర నారాయణ స్కూల్ అండర్ 12: బి. మనిషా సెయింట్ మేరీస్ హై స్కూల్ అండర్ 13: పి. సంజయ్ గీతాంజలి హై స్కూల్ అండర్14: కే. సాక్షార నారాయణ హై స్కూల్ ఈ కార్యక్రమానికి గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీనివాస్, కో-చైర్మన్ గుడాల వేణు, గుడాల శ్రీధర్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రధాన అతిథిగా జనగామ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు పంతులు ప్రభాకర్ పాల్గొని అభినందనలు తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కాసాల సంతోష్ కుమార్ ను పలువురు ప్రశంసించారు

## జమ్మికుంట పెద్దపట్నం శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తుల ఆహ్వానం



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** పెద్దపట్నం శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న దృష్టి కుంభం స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం తరఫున భక్తులకు ప్రత్యేక ఆహ్వానం అందించారు. దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ జమ్మికుంట, పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని స్వామివారి కృపపాత్రులు కావాలని కోరారు. మహోత్సవం శోభాయమానంగా సాగేందుకు భక్తులు భారీగా తరలివస్తారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈరోజు స్వామివారిని దర్శించుకున్న మాచర్ల వినయ్, సుంకరి శ్యామ్, మేడిపల్లి కుమార్, మేడిపల్లి రాజు పూజారులతో సమావేశమై దేవాలయం సేవలు, కళ్యాణ ఏర్పాట్లపై చర్చించారు. భక్తుల సౌకర్యాలపై పూజారులు సమాచారం అందించారు. స్వామివారి కళ్యాణం నేపథ్యంలో జమ్మికుంట ప్రాంతం భక్తి రసమయంగా మారనుంది.

## దేవాపూర్ మేజర్ పంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లు రమణారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం కాసిపేట మండలంలోని దేవాపూర్ మేజర్ పంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థి మడావి అనంత రావుతో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి అనంతరావు పానా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు రక్ష బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొంది వెంకటరమణ, సర్పంచ్ అభ్యర్థి మడావి అనంతరావు, కైలాస్, మచ్చ అశోక్, సంజీవ్, కొంగ విజయ్, అనీల్, శంకర్, నరేష్, గంధం శ్రీనివాస్, మోటూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**సారంగాపూర్ :** సారంగాపూర్, బీర్ పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై ఆదివారం సారంగాపూర్, బీర్ పూర్ మండల కేంద్రాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్ అభ్యర్థులు రోజువారీ ఖర్చులను అభ్యర్థులు తప్పనిసరిగా ఆడిట్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని, కేటాయించిన ఖర్చులోపే అభ్యర్థులు ఖర్చు చేయాలని ఎక్కువ మొత్తంలో డబ్బులను ఖర్చు చేసినట్లయితే వారిపై ఎన్నికల నియమావళి కింద కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని, ఒకరిపై ఒకరు ద్వేషించుకోకూడదని, ఇంటింటికి తిరుగుతూ తమ ప్రచారాన్ని శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో వాహనాలు, మైక్సెట్లు వాడే అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. అభ్యర్థులు ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల లోపు మాత్రమే గ్రామాల్లో ప్రచారం నిర్వహించుకోవచ్చన్నారు. గ్రామాల్లో గోడ రాతలు, పోస్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలపై వేయకూడదని, ప్రైవేట్ భవనాలపై వేసేప్పుడు తప్పనిసరిగా యజమానుల అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళిపై వివిధ అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎన్నికల ఆడిటింగ్ అధికారి మనోహర్, ఎంపీడీఓలు సలీం, భీమేష్,

## సంపాదకీయం

# రష్యాతో భారత్ స్ట్రాంగ్ బంధం

ఎట్టకేలకు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ కు వచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలం విమానాశ్రయంలో ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో రష్యా .. భరాత్ పర్యటన వెనక అసలు ఉద్దేశ్యం అదేనా..భారత్ లో రష్యా అధ్యక్షుడి పర్యటన అజెండా ఏంటి? ఎలాంటి ఒప్పందాలు చేసుకోబోతున్నారు? ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండబోతున్నాయి? ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ ముఖచిత్రం లో విప్లవాత్మక మార్పు? భారత్ శక్తి సామర్థ్యాలు నానాటికీ బలోపేతమవుతున్నాయి. పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలు అద్భుతాన్ని ఆవిష్కరిస్తున్నాయి. తాజాగా రష్యాతో భారత్ సంబంధాలు మరింతగా బలోపేతం కాబోతున్నాయి. భారతదేశానికి అన్నిరకా లుగా సంపూర్ణ సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భరోసా ఇచ్చారు. ఆయనే స్వయంగా భారత్ లో పర్యటి స్తున్నారు. పుతిన్ రెండు రోజుల పర్యటన ఆత్యంత ప్రాధాన్యతను సంతరించు కుంది. సవాళ్లను ఎదుర్కొని సమర్ధవంతంగా రాణిస్తున్న భారత్ శతృ దేశాలపట్ల సింహస్వప్నం కాబోతోంది. శతృ మూకలను తుద ముట్టించేందుకు.. ఉగ్రవాదాన్ని కనుమరుగు చేసేందుకు?సుదర్శన చక్రం భారత్ కు దివ్యాస్త్రం కాబోతోంది. భారత్ వినాశనానికి ప్రయత్నించేవాళ్లను భూస్థాపితం చేయాలి. పగతో పొరుగు దేశస్తులు కుట్రచేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజుకావాలి. శతృవుల కళ్లకు వాళ్ల చావు వాళ్లకే కనబడాలి ఉగ్రవాదంతో ఊగిపోయే దుర్మార్గులను కనుమరుగు చేయాలి.. ఇదీ భారత్ లక్ష్యం. దీనికి ప్రపంచంలోనే అంత్యంత శక్తివంతమైన రక్షణ క్షిపణులు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది. ప్రపంచంలో వివిధ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్ప టికీ.. భారత్ – రష్యా బంధాలు ప్రత్యేకం అని చెప్పాలి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని అమెరికా ఆంక్షలు విధించి ఆర్థికంగా ఇబ్బందిపెట్టినా.. రష్యాతో అనుబంధాన్ని విడదీయరానిది. భారత్ పట్ల రష్యాకున్న సన్నిహిత సంబంధంతో కీలక భాగస్వామ్యాలతో ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల భారత పర్యటనకు విచ్చేసారు. డిసెంబరు 4, 5 తేదీల్లో పుతిన్ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. రష్యన్ సైన్యం ఉక్రెయిన్‌ను ఆక్రమించడానికి కొన్ని నెలల ముందు, డిసెంబర్ 2021లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించారు. ఎన్నో సవాళ్లు.. అగ్రరాజ్యం అమెరికా హెచ్చరికల నేపథ్యంలో తాజాగా పుతిన్ భారత్ ను సందర్శించారు. తాజా పర్యటనలో 23వ వార్షిక భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొనబోతు న్నారు. ఈ సందర్భంగా సౌత్ బ్లాక్‌లో రష్యా అధ్యక్షుడికి రెడ్ కార్పెట్ స్వాగతం పలికేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ.. రష్యాపర్యటనకు వెళ్లిన సమయంలో పుతిన్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతంతో రష్యా సైనిక బలగాలు గౌరవించాయి. ఇపుడు భారత్ కు వచ్చిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సంప్రదాయ నృత్యరీతులతో స్వాగతం పలికారు మోడీ. స్వయంగా పాలెం విమానాశ్రయంలో పుతిన్ ను స్వాగతం పలకడమే కాకుండా.. ఆత్మీయ ఆలిగంగనం చేశారు. అంతేకాదు పుతిన్ తన వెంట తెచ్చుకున్న కారులో కాకుండా మోడీ కారులో ఎక్కడం విశేషం. అపుడు పుతిన్ ఆతిథ్యానికి ఫిదా అయిన ప్రధాని నరేంద్రమోడీ.. తన అధికారిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ లో ఇపుడు ప్రత్యేకంగా ఆతిథ్య మిచ్చారు. భారత్, రష్యాల మధ్య స్నేహం నేటికీ బలంగా ఉంది. ప్రధాని మోదీ ప్రభుత్వం వచ్చాక ఇది మరిం బలపడిందనే చెప్పాలి. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచీ పుతిన్ తో మం? సంబంధాలను కలిగి ఉన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ మొదటిసారి రష్యా వెళ్లారు ఆ సమయంలోనే పుతిన్ ఆయనకు అత్యంత గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేకంగా కూడా చూసుకున్నారు. ఇరు దేశాధినేతలూ ఇప్పటికీ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని అదే విధంగా మెయింటెయిన్ చేయడం గమనార్హం. వారిద్దరి మధ్యా బలమైన స్నేహానికి నిదర్శనమేరెండో రోజు పర్యటనలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే ఆత్మీయ విందును స్వీకరించారు.ప్రపంచ దేశాల్లో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారతదేశం–రష్యా మధ్య కొనసాగుతున్న దౌత్య సంబంధాలకు పుతిన్ పర్యటన ప్రతీకగా నిలవబోతోంది. రక్షణ సహకారం, వాణిజ్య ఒప్పందాలు, పౌర అణు భాగస్వామ్య అంశాలు కీలక అజెండాలో ఉన్నాయి. ఇరుదేశాల అధినేతలు పరస్పరం కీలక అంశాలపై చర్చించుకుని సముచిత నిర్ణయాలు తీసుకున్నారు. దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఒప్పందాలు చేసుకోబో తున్నారు. ఇంధనం, పరిశ్రమ, అంతరిక్షం, వ్యవసాయం, ఇతర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకోబోతున్నాయి. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశం పైనా ప్రధాని నరేంద్ర మోడీతో పుతిన్ చర్చలు జరిపారు రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురు పరిమాణం తాత్కాలికంగా తగ్గినప్పటికీ మాస్కో ఆ దేశానికి కీలక ఇంధన సరఫరాదారుగా కొనసాగించే విధంగా 25 ఒప్పందాలు చేసుకున్నారు.భారత్ – రష్యా దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల ఎజెండాలో ఎస్–400, ఎస్‌యు–57 స్టెల్త్ యుద్ధ విమానాల డీల్స్ తప్పకుండా ఉంటాయని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ స్పష్టం చేశారు. ఎస్‌యు–57 యుద్ధ విమానం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది. ఇది అతిశయోక్తి కాదు. పుతిన్ భారత పర్యటనలో ఈ అంశం కూడా ఎజెండాలో ప్రాధాన్యత ఇచ్చారు. భారత్–రష్యా సంబంధాలపై అమెరికా ప్రభావం ఉండకూడదన్న అర్థం వచ్చేలా.. ద్వైపాక్షిక సంబంధాలపై బయటి ఒత్తిళ్ల జోక్యం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నా రు. ఇరు దేశాల మధ్య రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులు బలోపేతం కానున్నాయి. భారతీయ సాంకేతికత, మ్యాన్ పవర్ ను రష్యా వినియోగించుకునే అంశాలపై చర్చ జరగబోతోంది. భారతీయ నిపుణులు, సెమీస్కిల్డ్ నిపుణులను రష్యా విరివిగా వినియోగించుకోబోతోంది. నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ , ఆతిథ్య రంగాలలో పనిచేయడానికి వీలు కల్పించే లేబర్ మొబిలిటీ ఒప్పందంపై కూడా ఇరుపక్షాలు ఒప్పందం చేసుకున్నాయి.. 1962 తర్వాత భారత్ కు సోవియట్ యూనియన్ స్నేహ హస్తాన్ని చాచింది. ఆసియాలో తమ పట్టును పెంచుకునేందుకు దోహదపడింది. మొట్టమొదటగా 1960ల ప్రారంభంలో సోవియట్ యూనియన్ భారత్ కు మిగ్ 21 యుద్ధ విమానాలను అందించింది. ఇవే అప్పట్లో అత్యంత అధునాతన ఫైటర్ జెట్ లు. ఇది అప్పట్లో ఒక గేమ్ ఛేంజర్ గా నిరూపించబడింది. దీంతో పాటూ రష్యా తన యుద్ధ సాంకేతికతను కూడా బదిలీ చేసింది. ఇది భారత్ స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు దోహదపడింది. ఇలా ప్రతీసారి రష్యా, భారత కు అండగా నిలబడింది. అలాగే ఇండియా కడా సోవియట్ యూనియన్ స్నేహాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ వచ్చింది. 1971లో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు బంగ్లాదేశ్ స్వతంత్ర యుద్ధం జరుగుతోంది. ఆ సమయంలో, అమెరికా దాని మిత్రదేశాలు పాకిస్తాన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తున్నాయి. వాటి నౌకాదళం భారతదేశాన్ని బెదిరించడానికి బంగాళాఖాతం వైపు కదులుతోంది.ఒక రకమైన ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఆ సమయంలో రష్యా భారత్ కు అండగా నిలబడింది. భారీ రాజకీయ రిస్క్ తీసుకుని మరీ తన యుద్ధ నౌకలను భారత సరిహద్దుల్లో మోహరించింది. దీంతో అమెరికా నౌకాదళం వెనక్కు తగ్గాల్సి వచ్చింది. ఈ సంఘటన భారత ప్రజల హృదయాల్లో సోవియట్ యూనియన్ పట్ల అచంచలమైన నమ్మకం, గౌరవాన్ని నింపింది. అవసరం వచ్చినప్పుడు భారతదేశంతో ఏ దేశం బేషరతుగా నిలబడిందో ప్రపంచం చూసింది. ఈ సంఘటన కేవలం సైనిక దళాల గురించి మాత్రమే కాదు..ఇరు దేశాల లోతైన స్నేహాన్ని కూడా తెలియజేస్తుంది.

# ఆర్థికాభివృద్ధిలో విమానయాన రంగం పాత్ర



ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం, విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమానరంగం పాత్ర వంటి అంశాలపై అవగాహనా కార్యక్రమాలు జరుపుతారు. ఐతే... చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌర విమానయా న దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజుకు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకే తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని ఏటా డిసెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక, ఆర్థికాభివృద్ధి కొరకు పౌర విమాన యానం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి, వాయు రవాణాలో అంతర్జాతీ య పౌర విమానయాన సంస్థ యొక్క పాత్రగురించి అవగాహ న కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్స వం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసిఏఓ) ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణా లను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్య సమితిపై ఉంది. పౌర విమానయానంలో అంతర్జాతీయ సహకారం, ఏకరూప తను సాధించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4 న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడా లో ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్ కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ (%×జూచీ%) ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మని దేశ రాజదాని బెర్లిన్లో జరిగింది. ఆ సమావేశానికి కేవలం 8 దేశాలు మాత్రమే హాజరయ్యాయి. హాజరైన ఎనిమిది దేశాలలో ఎటువంటి ఒప్పందాలు కుదర లేదు. 1906లో బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్ సైన్ లను కేటాయించింది. 1944 డిసెంబర్ 7 న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5 న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఓ స్థానంలో 1947 ఏప్రిల్ 4 న ఐసిఎఓ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26 దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించి నప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఓ స్థానంలో పిఐసిఎఓ పని చేయడం ప్రారంభిం చింది. 1994లో తొలిసారిగా అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరిపారు. అంతర్జా తీయ పౌర విమానయాన సంస్థ, 50వ వార్షికో త్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఓ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందిం చడం ఈ సంస్థ పూర్తి స్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మరియు ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ తో సహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పని చేస్తుంది. 2020నుండి 2023 వరకు: ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్ గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ దేశాలన్నీ విమాన రంగం, విమాన రవాణా వల్ల కలుగుతున్న సేవల్ని గుర్తుచేసుకుంటూ, విమానరంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను తీర్మానించుకుంటాయి. విమానయాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానంగా మొదటి విమానం ఎగిరినప్ప టినుంచి విమాన రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై విద్యార్థులకు అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి. విద్యా ర్థులకు వైమానిక రంగంపై ఆసక్తిని కలిగించాలి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరుట, విమాన పైలెట్, ఎయిర్ హోస్టెస్ కావడం, క్యాబిన్ క్రూ, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్స్, ఏరోనాటికల్ ఇంజినీర్స్ వంటి అనేకరకాల ఉద్యోగాలను పొందే అవకాశాల వంటి ఆలోచనలు పెంపొందించే, అవగాహన విద్యార్థులకు కలిగించాలి.

# ప్రవాసీల హక్కులు రక్షణ ఏదీ?

ప్రవాసీ భారతీయుల హక్కులు, భద్రత, సంక్షేమం వంటి అత్యంత కీలకమైన అంశాలను ప్రభావితం చేసే ఓవర్సీస్ మొబిలిటీ (విదేశీ వలస) బిల్–2025 రూపకల్పన దశలో ఉన్న పరిస్థితుల్లో, ప్రవాసుల స్వరాన్ని నిజంగా ప్రతిబింబించేలా ఈ చట్టం ఉండాలని తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యుడు చెన్నమనేని శ్రీనివాసరావుతో కూడిన ప్రతినిధి బృందం ఢిల్లీలో గురువారం తెలంగాణకు చెందిన ఏడుగురు పార్లమెంటు సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించింది. నాలుగు దశాబ్దాలుగా అమలులో ఉన్న ఎమిగ్రేషన్ యాక్ట్–1983 స్థానంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర మార్పులు ప్రతిపాదిస్తున్న సందర్భంలో, విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే లక్షలాది మంది వలస కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా, వారి హక్కులు రక్షితంగా ఉండేలా బిల్లు వుండాలని ప్రతినిధులు స్పష్టం చేశారు. భారతీయ వలస కార్మికులు విదేశాల్లో గౌరవంగా, భద్రతతో, శ్రమ విలువ కనుగుణంగా జీవించే అవకాశాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని కోరారు.విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్థాండింగ్ కమిటీ సభ్యురాలు, బీజేపీ ఎంపీ డీకే అరుణ, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కెఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, డా. కడియం కావ్య, గడ్డం వంశీక్రిష్ణ, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ లతో జరిగిన చర్చల్లో బిల్లు రూపకల్పనలో తొలగింప బడిన అనేక రక్షణా నిబంధనలను వారు స్పష్టంగా ప్రస్తావించారు. 2021 ముసాయిదాలో ఉన్న అనేక హామీలు, రక్షణలు ప్రస్తుత ప్రతిపాదనలో లేవని, అధికారం కేంద్రీకృతమయ్యే విధానం వలస కార్మికులపై దోపిడీ ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని భీంరెడ్డి,



శ్రీనివాసరావులు వివరించారు. వలస కార్మికులు నేరుగా కోర్టులను ఆశ్రయించే హక్కు తొలగించడం, మహిళలు%–%పిల్లల రక్షణలకు ప్రత్యేక నిబంధనలను 'సున్నిత వర్గాలు' అంటూ అస్పష్టమైన శీర్షికలో విలీనం చేయడం, రిక్రూట్మెంట్ ఏజెన్సీలు వసూలు చేసే ఫీజుల వివరాలను వెల్లడించే నిబంధన తొలగించడంతో రుణబానిసత్వం పెరుగే ప్రమాదం, విదేశాలకు పంపించిన అనంతరం ఏజెన్సీల బాధ్యతను పరిమితం చేయడం, విదేశాలనుంచి తిరిగివచ్చిన వారికి ఉండే పునరేకీకరణ వ్యవస్థ బలహీనపడటం, ఆరు నెలల లోపు డిపోర్ట్ అయిన వారిని 'రిటర్నీలు'గా పరిగణించక పోవడం వంటి అంశాలు ప్రవాసుల హక్కులను గణనీయంగా బలహీన పరుస్తాయని వారు గుర్తుచేశారు. 'ఎమిగ్రంట్', 'ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్', 'లేబర్' వంటి కీలక పదాల నిర్వచనాల్లో విద్యార్థులు, ఆధారితులు, డిజిటల్ కార్మికులు వంటి వర్గాలను బయటకు నెట్టడం, మానవ అక్రమ రవాణాకు స్పష్టమైన నిర్వచనం లేకపోవడం, కేంద్రీకృత పాలనా విధానంలో రాష్ట్రాలకు, కార్మిక సంఘాలకు, హక్కుల సంస్థలకు ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం వల్ల సమస్యల పరిష్కారం దూరమవుతుందనే ఆందోళనలు ప్రతిపాదించారు. ముఖ్యంగా ప్రతిపాదిత 'ఓవర్సీస్ మొబిలిటీ అండ్ వెల్ఫేర్ కౌన్సిల్'లో వలస కార్మికులను విదేశాలకు పంపే రాష్ట్రాలకు చోటు లేకపోవడం తీవ్రమైన లోపమని పేర్కొన్నారు. ఎమిగ్రేషన్ చెక్‌పోస్టులు రద్దు చేసినప్పటికీ ప్రత్యామ్నాయ నియంత్రణ వ్యవస్థ లేకపోవడం, ప్రయాణానికి ముందు శిక్షణా ప్రమాణాలు, విదేశాలలో అందించాల్సిన సహాయక సేవలు స్పష్టంగా లేకపోవడం, ఇంటిగ్రేటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ హక్కుల కంటే పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం, 24/7 హెల్ప్‌లైన్‌లు, విమానాశ్రయం%–%ఎంబసీ సహాయం తప్పనిసరి అంశాలుగా ప్రతిపాదించక పోవడం, శిక్షలు కేవలం రిక్రూట్మెంట్ ఏజెంట్లపైనే ఉండటం, విదేశీ యజమాన్యాలపై చర్యలేమీ లేకపోవడం, అక్రమ ఆన్‌లైన్ రిక్రూట్మెంట్, ట్రాఫికింగ్ నియంత్రణకు ప్రత్యేక నిబంధనలు లేకపోవడం, విధించే జరిమానాల్లో బాధితులకు పరిహారాన్ని కేటాయించక పోవడం వంటి అంశాలు కూడా వారి ప్రాతినిధ్యం వహించిన కోరల్లో భాగమయ్యాయి. ఇవన్నీ కలిపి చూస్తే బిల్లులో ప్రవాసీ కార్మికుల సంక్షేమం బలపడటానికి కాకుండా బలహీన పడే అవకాశం ఎక్కువగా ఉందని వారు ఎంపీల దృష్టికి తీసుకెళ్లారు. విదేశాల్లో భారతీయుల భద్రత, గౌరవం, జీవనోపాధి, రక్షణ వ్యవస్థలపై ఎటువంటి సందిగ్ధత లేకుండా చట్టం రూపొందించాలంటే ప్రస్తుత బిల్లును లోతుగా అధ్యయనం చేసి అవసరమైన సవరణలు చేయడం అత్యంత అవసరమని ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. వలస కార్మికుల హక్కులను కాపాడుతూ, దోపిడీని అరికట్టుతూ, రాష్ట్రాల సహకారంతో సమన్వయపూర్వక వ్యవస్థను ఏర్పాటు చేసే విధంగా బిల్లు రూపుదిద్దుకోవాలని వారు కోరారు.

# త్యాగమూర్తుల సేవలను గుర్తెరగాలి

దేశ మాతృ గౌరవాన్ని కాపాడటానికి, దేశరక్షణ కోసం, ప్రాణాలను ఫణంగా పెడుతూ, ధైర్యంగా పోరాటబాటలో పయనిస్తున్న సాయుధ యువత, అలాగే అమరవీరుల త్యాగాలను ఎలా విస్మరించగలం. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబాలకు, యుద్ధ భూమిలో క్షతగాత్రులకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన వెంటనే, ప్రభుత్వం తన రక్షణ సిబ్బంది సంక్షేమాన్ని నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించింది. ఆగష్టు 28, 1949 న, రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కమిటీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 న ఒక జెండా దినోత్సవాన్ని జరుపు కోవాలని నిర్ణయించింది. 1993 లో, భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధిత సంక్షేమ నిధులను ఒకే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి (ఫ్లాగ్ డే ఫండ్)గా ఏకీకృతం చేసింది.జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా పౌరులకు చిన్న జెండాలను పంపిణీ చేయడం, విరాళాలు సేకరించడం. దేశం కోసం పోరాడే సాయుధ దళాల సిబ్బంది సంబంధిత కుటుంబాలను, ఆధార పడిన వారిని జాగ్రత్తగా చూసుకోవడం భారత దేశ పౌర బాధ్యత అని భావించి నందున పతాక దినోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గాయపడినవారికి పునరావాసము, కల్పించడం, మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమము, పునర్నివాసము, కల్పించడం, సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమము ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. వారి సంరక్షణ, సంక్షేమం, పునరా వాసం జాతి బాధ్యత. అలాగే తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న మాజీ సైనికులు చికిత్స కోసం అధిక వ్యయాన్ని భరించలేని వారు




ఉన్నారు. అందువల్ల, వారి సంక్షేమం గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం అనివార్యం. వారిపై ఆధారపడే వారిని చూసుకోవాల్సిన బాధ్యతను ఫ్లాగ్ డే తెరపైకి తెస్తుంది. అట్టి అవసరమైన వారికి సహాయాన్ని అందించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలు సరిపోవు. అందువల్ల, ప్రతి పౌరుడు వారి సంరక్షణ, మద్దతు, పునరావాసం కోసం ఆర్థిక సహాయాన్ని అందించడంలో స్వచ్ఛంద సహకారాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. అందుకే ఈరోజు సాయుధ దళాల జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా ఆర్మీ, నేవీ, వైమానిక దళం చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకుని, అమరవీరుల, వికలాంగ సిబ్బందిపై ఆధారపడిన వారి పునరావాసం, సంక్షేమాన్ని పట్టించు కోవడం ప్రతి పౌరుడి విధి. రక్షణ మంత్రిత్వ శాఖలో భాగమైన కేంద్రీయ సైనిక్ బోర్డు స్థానిక అధికారుల ద్వారా ఈ నిధుల సేకరణను దేశ.వ్యాప్తంగా నిర్వహిస్తారు. సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ పరిపాలనకు కేంద్రియ సైనిక్ బోర్డు బాధ్యత వహిస్తుంది. దీనిని మేనేజింగ్ కమిటీ నిర్వహిస్తుంది. కేంద్రంలో రక్షణ మంత్రి నేతృత్వంలో, రాష్ట్ర / కేంద్రం పాలితాలలో గవర్నర్ / లెఫ్టినెంట్ గవర్నర్ ఆధ్వర్యం వహిస్తారు. భారత ప్రభుత్వ అత్యున్నత సంస్థ అయిన కేంద్రీయ సైనిక్ బోర్డ్ 32 మంది సైనిక్ బోర్డులు, 392 జిల్లా సైనిక్ బోర్డుల ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలకు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ నుండి నిధులు సమ కూరుతాయి. కేంద్రంలోని కేంద్రీయ సైనిక్ బోర్డు మాదిరిగానే రాష్ట్ర, జిల్లా సైనిక బోర్డుకు... మాజీ సైనికులు, వితంతువులు మరియు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాల్లో నివసిస్తున్న వారిపై పునరావాసం, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఆయా సైనిక్ బోర్డులు బాధ్యత వహిస్తాయి. భారత సాయుధ త్రివిధ దళాల...భారత సైన్యం , భారత వైమానిక దళం, భారత నావికాదళం మూడు సేవలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎరుపు, లోతైన నీలం, లేత నీలం రంగులలో చిన్న జెండాలు విరాళాలకు బదులుగా పంపిణీ చేయ బడతాయి. సేకరణ స్వచ్ఛంద సంస్థల ద్వారా అధికారిక, అనధికారిక మార్గాల ద్వారా నిర్వహించ బడుతుంది. దేశ ప్రజల ధన, ప్రాణ, మాన రక్షణకై అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తి స్తూ, విధి వంచితులుగా మారిన త్యాగ మూర్తులకు, వారిపై ఆధార పడిన కుటుంబీకులకు చేయూత అందించాల్సిన అవసరాన్ని, బాధ్యతను దేశ వాసులుగా అందరూ గుర్తించాలి.

# పిల్లల ప్రవర్తన, భవిష్యత్తుపై తండ్రి ప్రభావం



పిల్లలకు వారి నాన్నే మొదటి హీరో. ఇంటి వాతావరణం ఆరోగ్యకరంగా ఉంటేనే, పిల్లల మానసిక ఆరోగ్యం కూడా బలంగా ఉంటుంది. ప్రత్యేకించి, తండ్రి ఇంట్లో ఎలా ప్రవర్తిస్తారు, ఎలా మాట్లాడుతారు అనే అంశాలు పిల్లల మనసులో లోతుగా నాటుకుపోతాయి. పిల్లలకు వారి నాన్నే మొదటి హీరో. ఇంటి వాతావరణం ఆరోగ్యకరంగా ఉంటేనే, పిల్లల మానసిక ఆరోగ్యం కూడా బలంగా ఉంటుంది. ప్రత్యేకించి, తండ్రి ఇంట్లో ఎలా ప్రవర్తిస్తారు, ఎలా మాట్లాడుతారు అనే అంశాలు పిల్లల మనసులో లోతుగా నాటుకుపోతాయి. తండ్రి అంటే కేవలం సంపాదించే వ్యక్తి మాత్రమే కాదు, ఇంట్లో విలువలు, నైతికత, ధైర్యం, క్రమశిక్షణ వంటివన్నీ పిల్లలు ఆయన దగ్గరి నుంచే నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. అందుకే, పిల్లల ఎదుగుదల, వారి భవిష్యత్తు నిర్మాణం ప్రధానంగా తండ్రి ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో తండ్రి ఎలా ఉండాలి? నిపుణుల సలహా ఏంటి? పిల్లలు మాటల కంటే ముందు ప్రవర్తననే గమనించి, నేర్చుకుంటారు. తండ్రి ఇతరులతో ఎలా మాట్లాడుతున్నాడు, ఆయన తన కోపాన్ని ఎలా అదుపు చేసుకుంటున్నాడు, ఎలాంటి సందర్భాలలో సహనంతో ఉంటున్నాడు వంటి విషయాలను వారు చాలా నిశితంగా పరిశీలిస్తారు. అవే పద్ధతులను అనుకరించడానికి కూడా ప్రయత్నిస్తారు. అంతేకాకుండా, నిజాయితీ, బాధ్యత, దయ, సమయపాలన, క్రమశిక్షణ వంటి లక్షణాలు కూడా చిన్నప్పటి నుంచే తండ్రిని చూసి పిల్లలు అలవర్చుకునే అవకాశం ఉంది. పిల్లలు ఏదైనా చిన్న పని చేసినా, దానికి తండ్రి ప్రశంసించినప్పుడు వారు చాలా సంతోషిస్తారు. ఆ అభినందన వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అలా కాకుండా, వారు చేసే ప్రతి పనిలో తప్పులు వెతకడం, విమర్శించడం చేస్తే, పిల్లలు భయపడే స్వభావాన్ని ఎక్కువగా అభివృద్ధి చేసుకుంటారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసాన్ని దెబ్బతీస్తుంది. ఇంట్లో ప్రతి చిన్న విషయానికీ తండ్రి కోపం చూపించడం, గట్టిగా అరవడం, కొట్టడం లాంటివి చేస్తే, దాని ప్రభావం పిల్లలపై తీవ్రంగా ఉంటుంది. దీనివల్ల వారిలో భయం, అసురక్షిత భావం పెరుగుతాయి. అంతేకానీ, హింసను చాలా సాధారణ విషయంగా భావించి, వారు కూడా భవిష్యత్తులో ఇతరులతో అలాగే ప్రవర్తించే అవకాశం ఉంది. ముఖ్యంగా మగ పిల్లలు తండ్రి నుంచి ఆ ప్రవర్తనను అనుకరించాలని చూస్తారు. అదే విధంగా, తండ్రి తమ తల్లిని గౌరవంగా చూస్తే, పిల్లలు కూడా పెద్దయ్యాక మహిళలను గౌరవించడం, ఇంటి పనుల్లో సహాయం చేయడం, ప్రేమతో మాట్లాడటం వంటి మంచి అలవాట్లను నేర్చుకుంటారు. పిల్లలకు ఆదర్శంగా ఉండేందుకు, ప్రతి తండ్రి కచ్చితంగా కొన్ని పద్ధతులను పాటించాలి. పిల్లలతో కఠినంగా కాకుండా, వారిలో ధైర్యం నింపే విధంగా ప్రేమతో మాట్లాడాలి. పిల్లల ముందు కోపం, అసహనం, అసభ్యకర పదజాలం వాడటం వంటివి చేయకూడదు. భావోద్వేగాలను నియంత్రించుకోవాలి.తల్లిని గౌరవించడం.. ఇది పిల్లలకు నేర్పగలిగే గొప్ప పాఠం. పిల్లలు కుటుంబాన్ని ఎలా చూడాలి, ఇతరులతో ఎలా మెలగాలి అనే విషయాన్ని తండ్రి ద్వారా నేర్చుకుంటారు. మంచి అలవాట్లు పాటించాలి. పుస్తకాలు చదవడం, వ్యాయామం చేయడం వంటి మంచి అలవాట్లు నేర్చకోవాలంటే, ముందుగా తండ్రే వాటిని పాటించాలి. సమయం కేటాయించాలి. ఎంత పనిలో నిమగ్నమై ఉన్నా కూడా, తండ్రి కచ్చితంగా పిల్లల కోసం కొంచెం సమయం కేటాయించడం తప్పనిసరి. తండ్రి ప్రవర్తన పిల్లల జీవితంలో శాశ్వతమైన ముద్ర

# ఈ చిన్న టిప్స్‌తో.. యూత్ లుక్ గ్యారెంటీ




వయసు పెరుగుతున్న కొద్దీ చర్మం నిగారింపు తగ్గడం, ముడతలు రావడం, త్వరగా అలసిపోవడం వంటి మార్పులు సహజం. అయితే ఖరీదైన క్రీములు, చికిత్సలు, మందులు లేకుండానే వృద్ధాప్యాన్ని సహజంగా నెమ్మదింప చేయవచ్చని తాజా అధ్యయనాలు చెపుతున్నాయి. వయసు పెరుగుతున్న కొద్దీ చర్మం నిగారింపు తగ్గడం, ముడతలు రావడం, త్వరగా అలసిపోవడం వంటి మార్పులు సహజం. అయితే ఖరీదైన క్రీములు, చికిత్సలు, మందులు లేకుండానే వృద్ధాప్యాన్ని సహజంగా నెమ్మదింప చేయవచ్చని తాజా అధ్యయనాలు చెపుతున్నాయి. మనం ప్రతి రోజు ఉదయాన్ని ఎలా ప్రారంభిస్తామన్నదే మన ఆరోగ్యంపై, చర్మంపై చాలా పెద్ద మార్పును తీసుకువస్తుంది.ఉదయాన్నే లేవగానే ఫోన్ చూడటం చాలామందికి అలవాటు. కానీ దాని బదులు, లేవగానే కిటికీ తెరిచి బయట నుంచి వచ్చే సూర్యరశ్మిని మీ చర్మానికి తగిలేలా చేస్తే అది శరీరానికి చాలా మంచిది. సూర్యరశ్మి మన శరీరం యొక్క జీవ గడియారాన్నిసరిగ్గా అమరుస్తుంది. దీనివల్ల నిద్ర బాగా పడుతుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఉదయం ఐదు నిమిషాలైనా సూర్యరశ్మిని ముఖానికి తగలనివ్వడం అలవాటు చేసుకుంటే చర్మం కూడా కాంతివంతంగా ఉంటుంది. ఉదయాన్నే వేడి నీళ్లు తాగడం వల్ల వృద్ధాప్యం నెమ్మదిస్తుంది. వేడి నీళ్లు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటికి పంపిస్తాయి. అల్లం టీ, గ్రీన్ టీ, నిమ్మకాయ, తేనె కలిపిన పానీయాలు కూడా శరీరానికి శుభ్రతను, చురుకుదనాన్ని ఇస్తాయి. ఉదయం ఇలా తేలికైన ద్రవం తీసుకోవడం వల్ల కడుపుబ్బరం తగ్గి, చర్మం లోపలి నుంచి కాంతివంతంగా ఉంటుంది. నీళ్లు తాగాక లేదా లేవగానే కేవలం ఒక్క నిమిషం పాటు శరీరాన్ని నెమ్మదిగా కదిలించడం చాలా మంచి అలవాటు. దీనిని 'మొబిలిటీ మినిట్' అంటారు. మోకాళ్లు, చేతులు, మెడ, వెన్ను భాగాలను నెమ్మదిగా కదుపుతూ ఉంటే, శరీరంలో బిగుతుదనం (స్టిఫ్‌నెస్) తగ్గుతుంది. కండరాలు సడలుతాయి. ఈ చిన్న కదలిక శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుంది. మీ రోజు ఎలా గడుస్తుందో మీ అల్పాహారంపై ఆధారపడి ఉంటుంది. ఉదయాన్నే మాంసకృత్తులు (ప్రోటీన్) ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకుంటే శరీరం రోజంతా శక్తివంతంగా ఉంటుంది. గుడ్లు, వేరుశనగ వెన్న, పెరుగు, బాదం, ఓట్స్ వంటివి మంచి ఆహారాలు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి, తద్వారా నిస్సత్తువ రాకుండా చేస్తాయి.లేవగానే చాలామంది చేసే అత్యంత హానికరమైన పని ఫోన్ చూడటం. నిపుణుల ప్రకారం, ఫోన్ స్క్రీన్‌ను ఉదయం చూడటం వల్ల మన జీవ గడియారానికి అంతరాయం కలుగుతుంది. మానసిక ఒత్తిడి పెరుగుతుంది, ఏకాగ్రత తగ్గుతుంది. అంతేకాక, ఇది వృద్ధాప్యాన్ని వేగంగా తీసుకొచ్చే హార్మోన్లలో అసమతుల్యతకు కారణమవుతుంది. కాబట్టి, ఉదయం లేచిన వెంటనే కాకుండా, కనీసం 20 నిమిషాల గ్యాప్ ఇచ్చిన తర్వాత ఫోన్ చూడటం మంచిది. ఆ సమయంలో నీళ్లు తాగడం, స్వల్ప వ్యాయామం చేయడం వంటివి చేయండి. ఖరీదైన సౌందర్య సాధనాలు కాకుండా, ఈ చిన్న చిన్న అలవాట్లను ప్రతి ఉదయం క్రమంగా పాటించడం ద్వారా వృద్ధాప్య లక్షణాలను సహజంగా నియంత్రించవచ్చు. ఈ అలవాట్లు మీ ఆరోగ్యాన్ని, చర్మాన్ని దీర్ఘకాలం కాపాడుతాయి.

# పిల్లల ఏకాగ్రతను పెంచే మ్యాజికల్ స్టడీ స్పేస్





పిల్లలు పాఠాలు చదువుతున్నప్పుడు, వాళ్ల ఏకాగ్రత మరియు ఉత్సాహం చాలా ముఖ్యం. ఒక చక్కని, సుశ్రీకరించిన స్టడీ టేబుల్ ఉంటే, అది వాళ్లకు ఒక ప్రత్యేకమైన పని ప్రదేశంగా మారుతుంది. టేబుల్ మీద సరైన వెలుతురు అందించే డెస్క్ ల్యాంప్ పెట్టడం వల్ల కళ్లకు ఒత్తిడి తగ్గుతుంది మరియు చదవడం సులభమవుతుంది. అలాగే, పెన్సిల్స్, పెన్‌లు, ఇతర సాధనాలను ఆర్డర్‌గా ఉంచే హోల్డర్ ఉంటే, వాళ్లు అవతలకు చూడకుండా తమ పనిపై దృష్టి పెట్టగలరు. ఇలాంటి చిన్న మార్పులు పిల్లలలో క్రమశిక్షణను పెంచుతాయి మరియు అధ్యయనాన్ని ఆసక్తికరంగా మారుస్తాయి. మొత్తంగా, ఇటువంటి టేబుల్ ఒక సానుకూల ఎనర్జీని సృష్టిస్తుంది, దాని వల్ల పిల్లలు ప్రతిరోజూ చదువుటకు ఆకాంక్ష చెందుతారు. పిల్లల మనసులో మోటివేషన్‌ను రేకెత్తించడానికి, స్టడీ టేబుల్ మీద ప్రేరణాత్మక కొటేషన్లు పెట్టడం అద్భుతమైన ఆలోచన. ఉదాహరణకు, "విజయం కష్టపడటం నుండి వస్తుంది" అనే మాటలు వాళ్లను ప్రోత్సహిస్తాయి మరియు కష్టాలను అధిగమించే ధైర్యాన్ని ఇస్తాయి. ఇక స్టడీ ప్లానర్ ఒక అవసరమైన సాధనం, ఇది పిల్లలకు తమ రోజువారీ పనులను ప్లాన్ చేయటం, టైమ్ మేనేజ్‌మెంట్ నేర్పుతుంది. ప్రతి రోజు ముందుగానే పాఠాలు, హోమ్‌వర్క్‌లను గుర్తుచేసుకోవడం వల్ల వాళ్లు ఒత్తిడి లేకుండా పని చేస్తారు. ఈ కొటేషన్లు మరియు ప్లానర్ కలిసి పిల్లలలో ఒక లక్ష్యభావాన్ని సృష్టిస్తాయి, దాని వల్ల అధ్యయనం ఒక ఆనందకరమైన ప్రక్రియగా మారుతుంది. ఇలా చేయడం వల్ల పేరెంట్స్ కూడా తమ పిల్లల ప్రోగ్రెస్‌ను సులభంగా ట్రాక్ చేసుకోగలరు. స్టడీ సమయంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, టేబుల్ మీద ఒక వాటర్ బాటిల్ ఉంచడం మరపురాని చిట్కా. హైడ్రేటెడ్‌గా ఉండటం వల్ల వాళ్ల మెదడు ఆక్సిజన్ మరియు పోషకాలను బాగా పొందుతుంది, దాని వల్ల ఏకాగ్రత ఎక్కువ కాలం పాటు ఉంటుంది. అలాగే, ఎక్కువ శబ్దం చేయని ఒక చిన్న గడియారం పెట్టడం వల్ల, పిల్లలు సమయాన్ని గమనించకుండా తమ పనిపై దృష్టి పెట్టగలరు. ఈ గడియారం టిక్-టాక్ సౌండ్ లేకుండా డిజిటల్ డిస్‌ప్లే ఇస్తుంది, కాబట్టి డిస్‌ట్రాక్షన్ తగ్గుతుంది. వాటర్ బాటిల్ మరియు గడియారం కలిపి, పిల్లలలో ఒక ఆరోగ్యకరమైన అలవాటును పెంచుతాయి. ఇవి చిన్నవి అయినప్పటికీ, పిల్లల రోజువారీ రొటీన్‌ను మెరుగుపరుస్తాయి మరియు అధ్యయన సమయాన్ని సమర్థవంతంగా మారుస్తాయి. చివరగా, స్టడీ టేబుల్ మీద ఒక చిన్న మొక్క పెట్టడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది, ఇది పిల్లల మనసును శాంతపరుస్తుంది. మొక్కలు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి మరియు గాలి ప్రశుద్ధి చేస్తాయి, దాని వల్ల చదువుతున్నప్పుడు తాజాగా అనిపిస్తుంది. ఉదాహరణకు, ఒక చిన్న సక్యులెంట్ లేదా టూల్సీ మొక్క టేబుల్‌కు ఆకర్షణీయంగా కనిపిస్తుంది మరియు పిల్లలలో బాధ్యతాభావాన్ని కూడా పెంచుతుంది. ఈ మొక్క వల్ల టేబుల్ ఒక జీవంతమైన స్పేస్‌గా మారుతుంది, దాని వల్ల పిల్లలు చదువుటను ఒక సృజనాత్మక కార్యకలాపంగా భావిస్తారు. మొత్తంగా, ఈ చిన్న మార్పులు పిల్లల అకడమిక్ ప్రదర్శనను మెరుగుపరుస్తాయి మరియు వాళ్లలో ఒక సానుకూల మనోభావాన్ని పెంచుతాయి, ఫలితంగా అధ్యయనం ఒక ఆనందంగా మారుతుంది.

# గోళ్లలోనే ఆయుష్షు రహస్యం



గోళ్లు కేవలం అందానికే కాదు.. మీ ఆరోగ్యం, దీర్ఘాయువును కూడా వెల్లడిస్తాయని డేవిడ్ సింక్లెయిర్ వెల్లడించారు. గోళ్ల పెరుగుదల వేగం నెమ్మదిగా వృద్ధాప్యం చెందడాన్ని సూచిస్తుంది. నల్ల మచ్చలు, తెల్లటి గీతలు, వంకర గోళ్లు వంటి మార్పులు తీవ్ర అనారోగ్యాలకు సంకేతం కావచ్చు. గోళ్లు కేవలం అందానికే కాదు.. అవి మన ఆరోగ్యాన్ని, మనం ఎంతకాలం జీవిస్తామో కూడా చెబుతాయని ప్రపంచ ప్రఖ్యాత సైంటిస్ట్ డాక్టర్ డేవిడ్ సింక్లెయిర్ వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అయిన డేవిడ్ ప్రకారం.. గోళ్లు పెరిగే వేగం మన శరీరం ఎంత బాగా పనిచేస్తుందో చెప్పే ఒక ముఖ్యమైన సూచిక. "మీ గోళ్ల పెరుగుదల రేటు మీరు వృద్ధాప్యంలో ఉన్నారా లేదా అనేదానికి నిజంగా ఒక మంచి ఇండికేటర్" అని డాక్టర్ సింక్లెయిర్ అన్నారు. గోళ్లు ఎంత వేగంగా పెరుగుతున్నాయో అనే దాన్ని బట్టి మీ జీవసంబంధమైన వయస్సు తెలుసుకోవచ్చు. దీని అర్థం మీరు పుట్టిన రోజు ప్రకారం ఉన్న వయసు కాకుండా మీ శరీరం లోపల ఎంత ఆరోగ్యంగా ఉందో చెప్పే వయసు అన్నమాట. మీ గోళ్లు వేగంగా పెరుగుతున్నాయంటే.. మీరు సగటు మనుషుల కంటే నెమ్మదిగా వృద్ధాప్యం చెందుతున్నారని అర్థం. అంటే మీరు ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంది. 30 ఏళ్లు దాటాక గోళ్ల పెరుగుదల రేటు కొద్దిగా తగ్గుతుంది. దీనికంటే మరీ నెమ్మదిగా పెరిగితే మీరు వయసు కంటే త్వరగా ముసలితనం వైపు వెళ్తున్నట్లు సూచన కావచ్చు. ఈ అధ్యయన ఫలితాలను తెలుసుకున్న తర్వాత డాక్టర్ సింక్లెయిర్ కూడా తన గోళ్ల పెరుగుదలను తరచుగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. వయసు పెరిగే కొద్దీ గోళ్లు మారుతూ ఉంటాయి. దీనికి ప్రధాన కారణం రక్త ప్రసరణ మందగించడం, దీనివల్ల గోళ్లకు పోషకాలు తక్కువగా అందుతాయి. ఫలితంగా వయసు మీద పడినప్పుడు గోళు నీరసంగా, పెళుసుగా మారవచ్చు. అయితే, వయసు మాత్రమే కాదు, గోళ్లలో వచ్చే కొన్ని మార్పులు తీవ్ర అనారోగ్యాలకు సంకేతం కావచ్చు నల్లటి మచ్చలు – గీతలు: గోళ్ల కింద నల్ల మచ్చలు కనిపిస్తే అది చర్మ క్యాన్సర్ లాంటి తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. తెల్లటి మచ్చలు – గీతలు: శరీరంలో జింక్, కాల్షియం లేదా ఐరన్ లోపం ఉన్నట్లు లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ సోకినట్లు అర్థం చేసుకోవచ్చు. గోళ్లు వంకర పోవడం: గోళ్లు వెడల్పుగా మారి, వేలిముద్రల వైపు చుట్టుకుంటే అది శరీరంలో ఆక్సిజన్ లోపం ఉన్నట్లు సూచిస్తుంది. ఇది దీర్ఘకాలిక గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులకు సంకేతం కావచ్చు. గోళ్ల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వాటిలో కనిపించే ఏవైనా అసాధారణ మార్పులను వైద్యులకు చూపించడం ముఖ్యం.

## హై-ప్రోటీన్ పనీర్ బ్రేక్‌ఫాస్ట్‌లు



ఉదయం తీసుకునే అల్పాహారం మన రోజు మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మనం తీసుకునే అల్పాహారంలో ప్రోటీన్ శాతం ఎక్కువగా ఉంటే, అది రోజంతా నిరంతర శక్తిని అందిస్తుంది. ప్రోటీన్ జీర్ణమవడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి, ఇది త్వరగా ఆకలి వేయకుండా. ఉదయం తీసుకునే అల్పాహారం మన రోజు మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మనం తీసుకునే అల్పాహారంలో ప్రోటీన్ శాతం ఎక్కువగా ఉంటే, అది రోజంతా నిరంతర శక్తిని అందిస్తుంది. ప్రోటీన్ జీర్ణమవడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి, ఇది త్వరగా ఆకలి వేయకుండా, కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తద్వారా అనవసరమైన చిరుతిళ్లను తినకుండా బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. మన శరీరానికి అవసరమయ్యే రోజూవారి ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి, పనీర్ ఒక అద్భుతమైన ఆహారం. పనీర్ భుర్జీ టోస్ట్: గుడ్డు భుర్జీ మాదిరిగానే, తురిమిన పనీర్‌ను టమాటాలు, ఉల్లిపాయలు, క్యాప్సికమ్ మరియు తక్కువ మసాలాలతో కలిపి వండటం. ఇది త్వరగా తయారయ్యే రుచికరమైన ప్రోటీన్ వంటకం. క్రిస్పీగా ఉండే టోస్ట్‌తో కలిపి తీసుకుంటే, బిజీగా ఉండే ఉదయం వేళల్లో తక్షణ శక్తిని ఇస్తుంది. పనీర్ స్టఫ్డ్ పరాఠా: తురిమిన పనీర్‌ను వాము, కొత్తిమీర, పచ్చిమిర్చి వంటి వాటితో కలిపి పిండిలో నింపి చేసే సంప్రదాయ పరోటా ఇది. ఇది ఒక సంపూర్ణమైన క్లాసిక్ బ్రేక్‌ఫాస్ట్. అధిక శక్తిని ఇచ్చి, చాలా గంటల పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీన్ని పెరుగు లేదా పచ్చడితో కలిపి తీసుకోవచ్చు. పనీర్ వెజిటబుల్ ఉప్మా: సాంప్రదాయ ఉప్మాకు ప్రోటీన్ జోడింపు. ఉప్మా రవ్వతో పాటు, ముక్కలు చేసిన పనీర్, క్యారెట్లు, బీన్స్, బఠానీలు వంటి కూరగాయలను కూడా వేసి తయారుచేయడం. ఇది తేలికగా, పోషకాలతో నిండి ఉంటుంది. ఉదయం పూట ఉప్పు, కారం తక్కువగా ఉండే అల్పాహారాన్ని కోరుకునే వారికి ఇది సరైన ఎంపిక. గ్రిల్డ్ పనీర్ శాండ్‌విచ్: మ్యారినేట్ చేసిన పనీర్ ముక్కలు, తాజా కూరగాయలు మరియు పుదీనా చట్నీతో నింపి గ్రిల్ చేస్తే సరిపోతుంది. ఇది సమతుల్యతతో కూడిన మరియు త్వరగా కడుపు నింపే ఆహారం. బయట క్రిస్పీగా, లోపల ప్రోటీన్-రిచ్ పనీర్ ఫిల్లింగ్‌తో రుచికరంగా ఉంటుంది. పనీర్ ఆమ్లెట్: గుడ్డు ఆమ్లెట్, స్క్రాంబుల్‌లో చిన్న ముక్కలుగా కట్ చేసిన లేదా తురిమిన పనీర్‌ను, కొత్తిమీర, ఇతర కూరగాయలతో కలిపి తయారు చేసేదే పనీర్? ఆమ్లెట్?. ఈ కాంబినేషన్ ద్వారా ఒకే భోజనంలో గుడ్డు, పనీర్ రూపంలో రెండు బలమైన ప్రోటీన్ మూలాలను పొందుతారు. ఇది చాలా సులభమైన, బలమైన అల్పాహారం. మీ రోజును ఆరోగ్యకరంగా, శక్తివంతంగా ప్రారంభించాలంటే, ఈ 5 పనీర్ వంటకాలను మీ బ్రేక్‌ఫాస్ట్ లో ట్రై చేసి చూడండి!

# సూర్య కొత్త సినిమా.. స్టార్ నటుడి సతీమణికి ఛాన్స్



కోలీవుడ్ టాప్ హీరో సూర్య 47వ సినిమా ప్రారంభమైంది. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా పూజా కార్యక్రమం ప్రారంభమైంది. అందుకు సంబంధించిన ఫోటోను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. జీతూ మాధవన్ ఇప్పటికే రోమాంచమ్, ఆవేశం చిత్రాలతో వరుస విజయాల్ని అందుకున్న విషయం తెలిసిందే. రేపటి నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ మూవీలో క్యూట్ బ్యూటీ నజ్రియా ఫహద్ నటిస్తుంది. సూర్యకు జోడీగా వెండితెరపై ఆమె కనిపించనుంది. చాలారోజుల తర్వాత ఒక పాన్ ఇండియా సినిమాలో ఆమె భాగం కానుంది. ప్రముఖ నటుడు ఫహద్ ఫాసిల్‌కు నజ్రియా సతీమణి అనే విషయం తెలిసిందే. ఫహద్ ఫాసిల్, దర్శకుడు జీతూ మాధవన్ కాంబినేషన్‌లో వచ్చిన ఆవేశం సినిమా భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రేమలు, కొత్తలోక మూవీస్‌తో పాపులర్ అయిన యంగ్ హీరో నస్లెన్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ సుశిన్ శ్యామ్ సంగీతం అందిచడం విశేషం. 'ఆవేశం' లాంటి ఒక మాస్ ఎనర్జిటిక్ మూవీ తర్వాత జిత్తు మాధవన్ తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. శక్తిమంతమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో సూర్య కనిపించనున్నారు.

# పదేళ్లలో ఏం మారలేదు.. ఆ ఒక్కటి తప్ప

## వితికా శేరు-వరుణ్ సందేశ్ స్పెషల్ పోస్ట్

టాలీవుడ్ ప్రముఖ జంటల్లో వితికా శేరు- వరుణ్ సందేశ్ ఒకరు. 'పడ్డానండి ప్రేమలో మరి' అనే చిత్రంలో మొదలైన వీరిద్దరి జర్నీ పెళ్లి పీటలవరకు చేరుకుంది. ఈ సినిమాతోనే ప్రేమలో పడిన ఈ జంట కుటుంబాల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆగస్టు 19, 2016న వీరిద్దరు ఏడడుగులు వేశారు. అయితే ఈ జంట పెళ్లి తర్వాత బిగ్‌బాస్ మూడో సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాల్గొన్నారు. ఈ ఏడాది కొత్తింట్లో అడుగుపెట్టిన ఈ జంట సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఈ జంట తమ ఎంగేజ్‌మెంట్ రోజులను గుర్తు చేసుకుంది. నిశ్చితార్థం జరిగి సరిగ్గా నేటికి పదేళ్లు పూర్తయిందని ఇన్‌స్టాలో పంచుకున్నారు. ఈ పదేళ్ల మా ప్రేమలో అప్పటికీ.. ఇప్పటికీ ఏం మార్పు రాలేదని.. కేవలం మా వయస్సు సంఖ్య మాత్రమే పెరిగిందని పోస్ట్ చేశారు. మాకెలాంటి తొందర, గడువులు లేవు.. ఇప్పుడిప్పుడే మేమిద్దరం జీవితం గురించి నేర్చుకుంటున్నామని తెలిపారు. దశల వారీగా జీవితాన్ని నిర్మించుకుంటున్నామని సోషల్ మీడియా వేదికగా వితికా శేరు- వరుణ్ సందేశ్ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన అభిమానులు మీరిద్దరు ఇలాగే నూరేళ్లు సంతోషంగా ఉండాలని శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా.. ఈ ఏడాది వరుణ్ సందేశ్‌కు ఆయన సతీమణి వితికా శేరు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది. వరుణ్ సందేశ్ పుట్టిన రోజున మరిచిపోలేని గిఫ్ట్‌ను ఇచ్చి ఆశ్చర్యానికి గురిచేసింది. భర్త వరుణ్ బర్త్‌డే సందర్భంగా కొత్త ఇంటిని బహుమతిగా ఇచ్చింది. ఈ విషయాన్ని వరుణ్ సందేశ్ స్వయంగా వెల్లడించారు. ఈ గుడ్ న్యూస్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలను షేర్ చేశారు.



# గబ్బాలోనూ విజృంభించిన స్టార్క్.. పింక్ బాల్ టెస్టులో చిత్తైన ఇంగ్లండ్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా చెలరేగి ఆడుతోంది. యాషెస్ సిరీస్‌లో మొదటిదైన పెర్త్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన ఆతిథ్య జట్టు పింక్ బాల్ టెస్టులోనూ విజయఢంకా మోగించింది. ఈసారి కూడా పర్యాటక జట్టును మిచెల్ స్టార్క్ (6-75, 77, 2-64) దెబ్బతీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో అర్ధ శతకంతో ఆసీస్‌కు భారీ స్కోర్ అందించిన ఈ స్పీడ్‌స్టర్.. వికెట్ల వేటతో ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. స్వల్ప ఛేదనను 2 వికెట్లు కోల్పోయి ఛేదించిన ఆసీస్ సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. బ్యాటుతో బంతితో చెలరేగిన స్టార్క్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా గడ్డపై యాషెస్ సిరీస్ గెలవాలనే ఇంగ్లండ్ కల కల్లలయ్యేలా ఉంది. తొలి టెస్టులో చావుదెబ్బ తిన్న బెన్ స్టోక్స్ సేన.. గబ్బాలోనూ చేతులెత్తేసింది. మిచెల్ స్టార్క్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టగా.. మీడియం పేసర్ మైఖేల్ నెసర్ (5-42) తొలి ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆసీస్ విజయంలో భాగమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ (138 నాటౌట్) అజేయ శతకంతో ఆసీస్‌కు సవాల్ విసిరిన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నెసెర్, స్టార్క్ విజృంభణతో పర్యాటక జట్టు 241కే ఆలౌటయ్యింది. ఓపెనర్ జాక్ క్రాలే (44), కెప్టెన్ బెన్ స్టోక్స్(50) మాత్రమే రాణించారు. 65 పరుగుల స్వల్ప ఛేదనలో ట్రావిస్ హెడ్(22) ధనాధన్ ఆడగా.. కెప్టెన్ స్టీవ్ స్మిత్(23 నాటౌట్) సిక్సర్‌తో ఆసీస్‌ను గెలిపించాడు.



### రూట్ ఒక్కడే

పెర్త్‌లో మిచెల్ స్టార్క్ సూపర్ స్పెల్, ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీతో దారుణ ఓటమి చవిచూసిన ఇంగ్లండ్ గబ్బాలోనూ మ్యాచ్ అప్పగించేసింది. డే-నైట్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టులో జో రూట్(138 నాటౌట్) అజేయ శతకంతో పటిష్టంగా కనిపించిన ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా పైచేయి సాధించింది. ఇంగ్లిష్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఓపెనర్ వెథర్‌లాండ్(72), లబూసేన్(65), మిచెల్ స్టార్క్(77), స్టీవెన్ స్మిత్(61), అలెక్స్ క్యారీ(63)ల అర్ధ శతకాలతో ఆసీస్‌కు భారీ స్కోర్ అందించారు. 416కే ఎనిమిది వికెట్లు పడిన ఆతిథ్య జట్టు స్టార్క్ హాఫ్ సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ చూస్తుండగానే కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు జాక్ క్రాలే(44), బెన్ డకెట్(15) శుభారంభమిచ్చారు. తొలి వికెట్‌కు 48 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని విడదీసిన బోలాండ్ వికెట్ల వేటకు తెరతీశాడు. కాసేపటికే ఓలీ పోప్(26)ను నేసర్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత బొలాండ్ (2-33), స్టార్క్(2-48) కట్టుదిట్టమైన బౌలింగ్‌తో రూట్(15), హ్యారీ బ్రూక్(15), జేమీ స్మిత్(4)లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ పేసర్ల జోరుతో 128కే ఆరు వికెట్లు పడిన జట్టును ఆదుకునేందుకు బెన్ స్టోక్స్(50 నాటౌట్), విల్ జాక్స్(41) ప్రయత్నించారు. మూడోరోజు ఆట ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసిన ఇంగ్లండ్ నాలుగో రోజు అద్భుతం చేయలేకోయింది. స్టోక్స్ అర్ధ శతకంతో మెరిసినా.. మిగతావారి నుంచి సహకారం అందలేదు. దాంతో.. సిరీస్‌లో 2-0తో ఆసీస్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## ఒకే ఏడాదిలో వంద సిక్సర్లు.. టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్..!



భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో చెలరేగి ఆడుతున్న అభి.. ఒకే ఏడాది అత్యధిక సిక్సర్లతో రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ, రోహిత్ వంటి దిగ్గజ భారత క్రికెటర్లకు సాధ్యమవ్వని రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకాశమే హద్దుగా ఆడుతున్న ఈ పంజాబీ లెఫ్ట్ హ్యాండర్ సర్వీసెస్‌పై 3 సిక్సర్లతో ఒకే ఏడాది వంద సిక్సర్ల ఫీట్ నమోదు చేశాడు.

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జెర్సీతో చితక్కొట్టిన అభిషేక్ శర్మ.. టీ20ల్లోనూ తన తడాఖా చూపిస్తున్నాడు. దొరికిన బంతిని దొరికినట్టే స్టాండ్స్‌లోకి పంపే అభి.. ఒక క్యాలండర్ ఇయర్‌లో వంద సిక్సర్లతో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది జింబాబ్వే, శ్రీలంకపై, ఆసియా కప్‌లో మోత మోగించిన ఈ హిట్టర్ .. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదరగొట్టి సెంచరీ కొట్టేశాడు. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 2022లో 68 సిక్సర్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 2023లో శివాలెత్తిపోయిన హిట్‌మ్యాన్ 67 సిక్సర్లతో మూడో ప్లేస్‌లో.. యువకెరటం యశస్వీ జైస్వాల్ నిరుడు 36 సిక్సర్లతో నాలుగో స్థానంలో నిలిచారు.

ఇటీవలే ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొట్టిన అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లోనే థౌజండ్‌వాలా క్లబ్‌లో చేరాడు. కేఎల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్యకుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్-5లో ఉన్నారు. అయితే.. బంతుల పరంగా చూస్తే అభిషేక్ శర్మదే అగ్రస్థానం. 528 బంతుల్లో అభిషేక్ టీ20ల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

# స్పోర్ట్స్

## నితీష్ నిజంగా ఆల్‌రౌండరేనా?



నితీశ్ కుమార్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ నుండి మూడు ఫార్మాట్లలో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించిన ఏకైక క్రికెటర్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టెస్టు అరంగేట్రం చేసిన నితీశ్.. ఆస్ట్రేలియా గడ్డపై సత్తాచాటాడు. ప్రతిష్టాత్మక మెల్‌బోర్న్ మైదానంలో సెంచరీ చేసి ఆపై భారత జట్టులో రెగ్యూలర్ సభ్యునిగా మారాడు. గతేడాది టీ20, టెస్టుల్లో అరంగేట్రం చేసిన నితీశ్ రెడ్డి.. ఈ ఏడాది ఆస్ట్రేలియా టూర్‌లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అయితే అద్భుతమైన ఆల్‌రౌండ్ స్కిల్స్ ఉన్న నితీశ్‌ను టీమ్ మెనెజ్‌మెంట్ మాత్రం సరిగ్గా ఉపయోగించుకోవడంలో విఫలమైంది.

### నితీశ్ రోల్ ఏంటి?

హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీరును చూస్తుంటే నితీశ్ నిజంగా ఆల్‌రౌండరేనా సందేహం వ్యక్తమవుతోంది. నితీశ్ ప్రధాన జట్టుకు ఎంపిక అవుతున్నప్పటికి తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోతున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడ్డ నితీశ్ తిరిగి స్వదేశంలో వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌లో నితీశ్‌తో కనీసం పది ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేదు. ఆ తర్వాత సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికి ఈడెన్ గార్డెన్స్ టెస్టు ముందు అతడిని జట్టు నుంచి రిలీజ్ చేశారు. అయితే కోల్‌కతా టెస్టులో భారత్ ఘోర ఓటమి పాలవ్వడం, శుభ్‌మన్ గిల్ గాయపడడంతో అతడికి మళ్లీ పిలుపు నిచ్చారు. అయితే గౌహతి వేదికగా జరిగిన రెండో టెస్టు తుది జట్టులో నితీశ్‌కు చోటు దక్కింది. కానీ ఈ మ్యాచ్‌లో కూడా నితీశ్‌కు ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం లభించలేదు. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి కేవలం పది ఓవర్లు మాత్రమే నితీశ్ వేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150 ఓవర్లు పైగా బౌలింగ్ చేస్తే.. నితీశ్‌కు కేవలం 6 ఓవర్లు దక్కాయి. నితీశ్ తన మీడియం పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలడు. ఇంతకుముందు ఆసీస్, ఇంగ్లండ్ టూర్‌లలో బంతితో కూడా నితీశ్ సత్తాచాటాడు. కానీ స్వదేశంలో టీమ్ మేనేజ్‌మెంట్ ఎందుకు బౌలింగ్ చేయించడం లేదో అర్థం కావడం లేదు. అదేవిధంగా ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం 5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. దీంతో గంభీర్‌పై అశ్విన్, ఆకాష్ చోప్రా వంటి మాజీలు విమర్శలు వర్షం కురిపించారు. హార్దిక్ పాండ్యా స్థానంలో అతడిని జట్టులోకి తీసుకున్నప్పుడు ఎందుకు బౌలింగ్ చేయించడం లేదని అశ్విన్ ప్రశ్నించాడు.

### నితీశ్‌కు నో ఛాన్స్

సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా నితీశ్ ఎంపికయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం రాలేదు. ప్రధాన ఆల్‌రౌండర్‌గా జట్టులోకి తీసుకుని అతడిని బెంచ్‌కే పరిమితం చేయడాన్ని చాలా మంది తప్పుబడుతున్నారు. అదేవిధంగా మొన్నటి వరకు టీ20ల్లో భాగంగా ఉన్న నితీశ్‌ను పాండ్యా రావడంతో జట్టు నుంచి తప్పించారు. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ఎంపిక భారత జట్టులో ఈ ఆంధ్ర ఆల్‌రౌండర్‌కు చోటు దక్కలేదు. దీనిబట్టి నితీశ్ టీ20 ప్రపంచకప్ ప్రణాళికలలో లేనిట్లు తెలుస్తోంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.